# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 246 (కాంప్లిమెంటరీ కాపీ) 23-5 - 2024 పేజీలు : 12

Digital Edition




## ఏపీ కొత్త సీఎంని కలుస్తా..!

### సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

- కుటుంబసమేతంగా శ్రీవారిని దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి
- ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి తిరుమలకు
- ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అక్కడి ముఖ్యమంత్రిని కలుస్తా
- ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు పరస్పరం సహకరించుకోవాలి
- తిరుమలలో సత్రం నిర్మిస్తాం: సీఎం రేవంత్



2లో..

## పంట బోనస్ పై ....

# డైలాగ్ వార్

### కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

పంట బోనస్ పై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది. ఇచ్చిన హామీ ప్రకారం... ఏ రకం వడ్లకైనా రూ. 500 బోనస్ ఇవ్వాల్సిందేనంటూ మిగతా పక్షాలు కూడా డిమాండ్ చేస్తున్నాయి. వరి పంటకు బోనస్ అంశం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఇటీవలే మంత్రివర్గ సమావేశం తర్వాత మంత్రులు మీడియాతో మాట్లాడుతూ వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించారు. దీంతో అసలు రాజకీయ రగడ మొదలైంది.

- ఇచ్చిన హామీ ప్రకారం... ఏ రకం వడ్లకైనా రూ. 500 బోనస్ ఇవ్వాల్సిందే
- వరి పంటకు బోనస్ అంశం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్
- హామీ ఇచ్చారు కదా...!
- అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చిన కాంగ్రెస్
- బోనస్ అంశంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ తెరపైకి
- మరోవైపు కాంగ్రెస్ ను ప్రశ్నిస్తున్న బీజేపీ
- అప్పుడు మాట ఇచ్చి... ఇప్పుడు ఇవ్వమని చెప్పడమేటి: బీజేపీ



**హామీ ఇచ్చారు కదా...!**

అసెంబ్లీ ఎన్నిక వేళ కాంగ్రెస్ మేనిఫెస్టోలో పంట బోనస్ పై హామీనిచ్చింది. రైతు ఏ రకం వరి పండించినా, ఎన్ని క్వింటాలు పండించినా... క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్న విషయాన్ని ప్రతిపక్ష పార్టీలు గుర్తుచేస్తున్నాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ మాట మార్చి... కేవలం సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇవ్వడమేంటని

మిగితాది 2లో...

## జీవ వైవిధ్యం... భవిష్యత్ తరాలకు...

# విలువైన ఆస్తి

### అదనపు కలెక్టర్ రమేష్

మెదక్ ప్రత్యేక ప్రతినిధి:

జీవ వైవిధ్యం అనేది భవిష్యత్ తరాలకు విపరీతమైన విలువైన ప్రపంచ ఆస్తి అని విద్యార్థి దశ నుండే సమాజానికి అవగాహన చేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రమేష్ పిలుపునిచ్చారు.

బుధవారం రోజున సమీకృత కలెక్టర్ సమావేశ హాలులో ప్రపంచ జీవ వైవిధ్య దినోత్సవాన్ని జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ కోఆర్డినేటర్స్ సుదర్శన్ మూర్తి సంబంధిత విద్యార్థినులతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



2లో..

## దళిత వైతాళికుడు

# భాగ్యరెడ్డి వర్మ

### - కలెక్టర్ రాహుల్ రాజ్



2లో..

మెదక్ ప్రత్యేక ప్రతినిధి:

దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు బుధవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో భాగ్యరెడ్డి వర్మ 136 వ జయంతి ఉత్సవాలను సంబంధిత షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి విజయలక్ష్మి ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రమేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, సంబంధిత అధికారులతో కలిసి భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ ఘనంగా నిర్వహించారు.


## అందరికీ కొత్త రేషన్ కార్డులు

### రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం..!



2లో..

### అవసరమా!?




## రైతులను దగా చేస్తున్న కాంగ్రెస్

- సన్నవడ్లకే బోనస్ ఇస్తామనడం రైతులను మోసం చేయడమే..
- జూన్ లోనే 7500రైతు భరోసా ఇవ్వాలి
- తరుగు లేకుండా వెంటనే వడ్లు కొనాలి
- ఆగ్రో సేవా కేంద్రాల్లో పచ్చి రొట్టె విత్తనాలు ఇవ్వడం లేదు
- కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన హరీష్ రావు



2లో..

## ధాన్యం చివరి గింజవరకు

# కొనుగోలు చేస్తాం

- ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- రైతులు ఆందోళనకు గురి కావద్దు
- ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేసే వరకు దాన్యం కొనుగోలు కేంద్రాలు తెరిచి ఉంటాయి



మెదక్ ప్రత్యేక ప్రతినిధి:

మెదక్ జిల్లా లోదాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టరు రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ పట్టణం లోని దాయార లో ఏర్పాటు చేసిన సెంటర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుదవారం సందర్శించి ధాన్యం కొనుగోలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ దాయర కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ తుది దశలో ఉన్నందున త్వరితగతిన కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు పూర్తి చేసి మిల్లుకు ధాన్యం తరలించాలని నిర్వహకులను ఆదేశించారు. ఇప్పటి వరకు 317 రైతుల నుండి 13127 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసారని మరియు ట్యాబు ఎంట్రీ కూడా పూర్తి చేసి రైతుల ఖాతాలో డబ్బులు జమచేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ప్రస్తుతము వరిధాన్యం కొనుగోళ్ళు ముమ్మరముగా జరుగుచున్నవని గత యాసంగి సీజన్లో ఈరోజు నాటికి 1,14,000 టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేయటం జరిగింది మరియు

మిగితాది 2లో...

# పంట బోనస్ పై.... డైలాగ్ వార్

(మొదటిపేజీ తరువాయి)

ప్రశ్నిస్తున్నాయి. ఇచ్చిన హామీ మేరకు దొడ్డు వడ్లకు కూడా రూ.500 బోనస్ ఇవ్వాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ బోనస్ అంశపై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ బలంగా తెరపైకి తీసుకువస్తోంది. మరోవైపు బీజేపీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోంది. అప్పుడు మాట ఇచ్చి... ఇప్పుడు ఇవ్వమని చెప్పడమేంటని నిలదీస్తోంది. సన్న వడ్ల పేరుతో సర్కార్ తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపిస్తోంది. మరోవైపు ప్రతిపక్ష పార్టీల ఆరోపణలపై ప్రభుత్వంలోని మంత్రులు, పెద్దలు గట్టిగా కౌంటర్ ఇస్తున్నారు.

మరోవైపు మార్కెట్ లో సన్న వడ్లకు రోజురోజుకూ డిమాండ్ పెరుగుతుంది.దొడ్డు రకాలను తినేందుకు ప్రజలు పెద్దగా ఆసక్తి చూపటం లేదు. దొడ్డు వడ్లను కేవలం తెల్ల రేషన్ కార్డు వినియోగదారుల కోసమే కొనుగోలు చేసి ప్రజలకు సరఫరా చేస్తుంది. అందులోనూ మెజారిటీ శాతం బియ్యం.... అడ్డదారిలో రేషన్ డీలర్లు,మిల్లర్ల వద్దకే చేరుతుందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.

దొడ్డు వడ్లను రీసైక్లింక్ చేస్తూ దందాకు నడుపుతున్న ఘటనలు వెలుగు చూస్తూనే ఉన్నాయి. దీని ద్వారా.... ప్రభుత్వ సొమ్ముకు భారీగానే గండి పడుతోంది. ఈ తరహా దందాకు అడ్డుకట్ట వేయడానికే సన్నవడ్లను ప్రోత్సహించే ఆలోచనలో సర్కార్ ఉందన్న అభిప్రాయాలు అధికారికవర్గాల నుంచి వ్యక్తమవుతున్నాయి.

ప్రస్తుతం యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుంది. అకాల వర్షాల కారణంగా అనేక ప్రాంతాల్లో ఐకేపీ కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడిసిపోయింది. మరోవైపు తరుగు,తూకం పేరిట కోతలు విధిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఈసారి వర్షాలు ముందుగానే పడొచ్చు అని వాతావరణ శాఖ అంచనాలు ఉండటంతో.... రైతులు విత్తనాల కోసం కేంద్రాల వద్ద క్యూలు కడుతున్నారు.

రైతులకు రెండు లక్షల రుణమాఫీపై కసరత్తు చేయాల్సి ఉంది. ఇలాంటి కీలక సమస్యలు ఓవైపు ఉన్న నేపథ్యంలో.... తొందరపడి పంట బోనస్ పై ప్రకటన చేశారా అన్న చర్చ కూడా వినిపిస్తోంది. రాబోయే రోజుల్లో పంట బోనస్ పై అధికార పార్టీ నుంచి ఎలాంటి ప్రకటనలు వస్తాయనేది చూడాలి...!

## జీవ వైవిధ్యం... భవిష్యత్ తరాలకు... విలువైన ఆస్తి

(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్య యొక్క ప్రాముఖ్యత మరియు ఈ సమస్యపై అవగాహన కారణంగా, UN ఏటా అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవాన్ని జరుపుకోవాలని నిర్ణయించిందని చెప్పారు మానవ మనుగడ జీవవైవిధ్యం మీద ఆధారపడి ఉంటుందని ప్రకృతిని కాపాడుకోవడం కోసం మనమంతా నిరంతరం శ్రమించాల్సిన అవసరం ఉంటుందని, వాతావరణ నీటి శబ్ద కాలుష్యాలతో ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడి అకాల వర్షాలు, బ్యాక్టీరియా వైరస్ వ్యాప్తి చెందుతున్నాయని, అడవులు నరికివేత వలన సకాలంలో వర్షాలు పడక పంటలు పండటం లేదని చెట్లు నాటి భూతాపాన్ని తగ్గించి జీవవైవిధ్యాన్ని పరిరక్షించాలని, ఇలాంటి అంశాలను భావి భారత పౌరులుగా విద్యార్థి విద్యార్థులు సమాజంలోకి తీసుకుని అభివృద్ధి చెందుతున్న దేశాల్లో గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న 80 శాతం మంది ప్రజలు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కోసం సాంప్రదాయ మొక్కల ఆధారిత మందులపై ఆధారపడుతున్నారని చెప్పారు. మొక్కలు నాటడం వలన పర్యావరణ సమతుల్యత ఏర్పడుతుందని చెప్పారు



## మోడీకి మద్దతుగా వారణాసిలో జిల్లా బీజేపీ అధ్యక్షుడి ప్రచారం

మెదక్ ప్రత్యేక ప్రతినిధి:

ప్రధాని నరేంద్ర మోడీ పోటీ చేస్తున్న వారణాసిలో బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, బండి సంజయ్, పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి తో కలిసి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ ప్రచార పత్రాలు పంపిణీ చేశారు. నరేంద్ర మోడీ కి మద్దతుగా వారు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కమలం పువ్వుకు ఓటేసి నరేంద్ర మోడీని గెలిపించాలని కోరారు. మోడీ మూడోసారి ప్రధాని కావడం ఖాయమని, అలాగే 400 సీట్లు సాధించి ఘనవిజయాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. నాయకులు గజానంద్, జ్యోషి, మహేష్, కరణం పరణీత, తదితరులు ఉన్నారు.



## దళిత వైతాళికుడు భాగ్యరెడ్డి వర్మ

(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భాగ్యరెడ్డి 1906లో షెడ్యూల్డు కులాల బాలబాలికలకు విద్యను నేర్పడం కోసం హైదరాబాదు లోని ఈసామియా బజారులో జగన్మిత్ర మండలిని స్థాపించడం హరిజనులలో విద్యావశ్యకతను గుర్తించి 1910వ సంవత్సరంలో జగన్మిత్ర మండలి ఆధ్వర్యంలో మొదటి ప్రాథమిక పాఠశాలను ప్రారంభించారన్నారు.భాగ్య రెడ్డి వర్మ అంటరాని కులాల ఉద్ధరణకై 1911లో మన్యసంఘాన్ని ఏర్పాటు చేశాడని అప్పటి నుండి జగన్మిత్ర మండలి యొక్క కార్యకలాపాలు మన్యసంఘం ద్వారా కొనసాగించడం. మన్యసంఘం అంటరాని కులాల ప్రజల్లో సాహిత్యం, హరికథలు, ఉపన్యాసాల ద్వారా చైతన్యం తీసుకురావటానికి ప్రయత్నించిందని వివరించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు









## ఏపీ కొత్త సీఎంని కలుస్తా..!

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిరుమలలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల కొత్తసీఎంను కలుస్తానని చెప్పారు. తిరుమల శ్రీవారిని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన.... ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అక్కడి ముఖ్యమంత్రిని కలుస్తానని చెప్పారు. తిరుమలలో సత్రం నిర్మిస్తాం....

ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు పరస్పరం సహకరించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రెండు రాష్ట్రాలు కూడా అభివృద్ధిపథంలో నడవాలని ఆకాంక్షించారు. తిరుమలలో తెలంగాణ ప్రభుత్వం తరపున సత్రం, కల్యాణమండపం నిర్మిస్తామని తెలిపారు. ఇదే విషయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని కలిసి విజ్ఞప్తి చేస్తానని రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేవలం తెలంగాణ నుంచి వచ్చే భక్తులకే కాకుండా దేశవ్యాప్తంగా వచ్చే భక్తులకు ఉపయోగపడేలా ఈ సత్రాన్ని నిర్మిస్తామని చెప్పుకొచ్చారు. గతేడాది కరువు ఉన్నప్పటికీ ఈ ఏడాది సకాలంలో వర్షాలు పుడుతున్నాయని రేవంత్ రెడ్డి చెప్పారు. రుతుపవనాలు రాక సకాలంలో ఉందని... ఈ ఏడాది సమవృద్ధిగా వర్షాలు పడి, పంటల పండాలని శ్రీవారిని కోరుకున్నట్లు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చారు.బుధవారం వేకువ జామున రేవంత్ రెడ్డి మనుమడికి పుట్టు వెంట్రుకలు సమర్పించిన తర్వాత కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి తిరుమలకు వచ్చిన రేవంత్ రెడ్డికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

గతేడాది డిసెంబర్ లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మరోవైపు ఏపీలో వైసీపీ సర్కార్ ఉంది. అయితే ఇరువురు ముఖ్యమంత్రి కలిసిన సందర్భం లేదు. పైగా ఏపీలో ఎన్నికల ప్రకటన రావటంతో.... ప్రచారం హడావిడి మొదలైంది. మరోవైపు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డికి... సీఎం జగన్ కనీసం అభినందనలు కూడా చెప్పలేదన్న వార్తలు కూడా వినిపించాయి.

మరోవైపు ఏపీ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కూడా టార్గెట్ చేశారు జగన్. కడపలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడిన ఆయన.... రేవంత్ రెడ్డి అనే వ్యక్తి చంద్రబాబు ఏజెంట్ అని ఆరోపించారు. వైసీపీ ఓట్లను చీల్చేందుకు షర్మిల రూపంలో కాంగ్రెస్ పార్టీని రంగ ప్రవేశం చేయించారని వ్యాఖ్యానించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా.... ఈ ఎన్నికల్లో తమదే విజయమని చెప్పుకొచ్చారు.

ఏపీలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా....సత్స సంబంధాలనే కోరుకుంటున్నామని రేవంత్ రెడ్డి తాజాగా ప్రకటించటం ఆసక్తికరంగా మారింది. ఇరు రాష్ట్రాలు కూడా అభివృద్ధిపథంలో నడవాలని ఆకాంక్షించారు. అయితే జూన్ 3వ తేదీన వెలువడే ఫలితాల్లో ఆంధ్రప్రదేశ్ లో ఏ పార్టీ గెలవబోతుందనేది తేలబోతుంది...!

## ధాన్యం చివరి గింజవరకు కొనుగోలు చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

410 కొనుగోలు కేంద్రాలలో సుమారు ధాన్యం కొనుగోలు పూర్తికాలేదు. కానీ ప్రస్తుతం జిల్లాలో మొత్తం 410 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 2,22,082.120 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం 51309 రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి రూ.355.45 కోట్లు చెల్లించడం జరిగింది.

108 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యిందని తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో మిగిలి ఉన్న ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు పూర్తి చేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. అదే విధముగా జిల్లాలోని 34 బైలేడ్ మిల్లులు మరియు 31 రా మిల్లులకు ధాన్యం కేటాయించడం జరిగింది. ధాన్యం కొనుగోలు వేగవంతం చేసేందుకు మన జిల్లా నుండి సిద్దిపేట జిల్లాకు 10,000 మెట్రిక్ టన్నులు మరియు మహబూబ్ నగర్ జిల్లాకు 40,000 మెట్రిక్ టన్నులు ధాన్యం పంపించడం జరుగుతుంది. ఇప్పటి వరకు జిల్లాలో సుమారుగా 600 కు పైగా లారీలు అందుబాటులో వున్నవి. ఇవి కాకుండా ఇతర జిల్లాల కోసం 150 లారీల వరకు తెప్పించడం జరుగుతుంది. తద్వారా ధాన్య సేకరణ ప్రక్రియ వేగవంతం అవుతుంది.



జిల్లాలోని రైతులందరికి కూడా తెలియచేయునది పండించిన ప్రతిధాన్యంగింజ ప్రభుత్వము కొనుగోలు చేస్తుంది, అకాల వర్షాలకు రైతులు కంగారూపడకండి, ప్రతి రైతు పండిచిన ప్రతీ ధాన్యం గింజ కొనుగోలు పూర్తి చేసే వరకు ప్రతి సెంటర్యూడా పని చేస్తుందని జిల్లారైతాంగానికి హామీ ఇచ్చారు.

కలెక్టర్ వెంట పౌర సరఫరాల అధికారి బ్రహ్మారావు, మెదక్ తాహాసిల్దార్ శ్రీనివాస్ లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రైతులను దగా చేస్తున్న కాంగ్రెస్

సిద్దిపేట ప్రతినిధి:

అసెంబ్లీ ఎన్నికలప్పుడు కాంగ్రెస్ అన్ని పంటలకు 500 బోనస్ ఇస్తామని చెప్పి, ఇప్పుడు కేవలం సన్న వడ్లకే ఇస్తామనడం రైతులను మోసం చేయడమే అవుతుందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ పేర్కొన్నారు. రూపాయికి 95 శాతం దొడ్డువడ్లు పండించే వాళ్లకు బోనస్ ఎగ్గొట్టి, కేవలం ఐదు శాతం సన్నవడ్లు పండించే వాళ్లకు బోనస్ ఇస్తామనడం రైతులను దగా చేయడమే అవుతుందని హరీష్ రావు అన్నారు. బుధవారం చిన్నకోడూరు మండల కేంద్రము లోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సందర్శించి రైతుల ఇబ్బందులపై ఆరాతీశారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... తుఫాన్ ప్రభావంతో వచ్చే మూడు రోజులు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నా ప్రభుత్వం మాత్రం రోజుల తరబడి వడ్లు కొనకపోవడం వల్ల వడ్లు తడిచే అవకాశం ఉందన్నారు. ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతులు కల్లాల్లో పడిగాపులు కావలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తడిసిన వడ్లతో సహా అన్ని వడ్లను కొంటున్నామని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి వేరేలా ఉందనీ, చిన్నకోడూరు కేంద్రాల్లో రైతులు 20 రోజులుగా వేచి చూస్తున్నారనీ తెలిపారు.ధాన్యం ఒకటికి రెండుసార్లు తడిసి మొలకెత్తింది. ధాన్యం రైస్ మిల్లుకు వెళ్లాక తేమ శాతం ఎక్కువ ఉందని, మొలకెత్తిందని కొనడం లేదనీ,కొన్నా తరుగు తీసేయడం వల్ల సంచికి మూడు కిలోలు కోతపెట్టే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.తరుగు లేకుండా వెంటనే వడ్లు కొనాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తడిచిన, మొలకెత్తిన వడ్లను కూడా కొనాలన్నారు.40శాతం ధాన్యం ఇంకా కొనుగోలు కేంద్రాల్లోనే ఉందనీ ,లారీల సంఖ్య పెంచి ధాన్యాన్ని కొనాలని ప్రభుత్వాన్ని కోరారు.

చిన్నకోడూరు రైతులతో మాట్లాడినప్పుడు ఇంటి అవసరాలకు మాత్రమే సన్నవడ్లు పండిస్తామని, పండించే మిగతా వడ్లన్నీ దొడ్డువడ్లేనని చెబుతున్నారు. పెట్టుబడి ఎక్కువ దిగుబడి తక్కువైన సన్నరకాన్ని సాధారణంగా రైతులు సాగు చేయరనీ తెలిపారు.సిద్దిపేట జిల్లాలో 3,38,389 ఎకరాల్లో వరి సాగయింది. 3 లక్షల 29 వేల ఎకరాల్లో దొడ్డు రకం వేశారు. 16 వేల ఎకరాల్లో మాత్రమే సన్నరకం వేశారు. వరిధాన్యానికి బోనస్ అని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కుట్రతో ఎగ్గొట్టిందన్నారు. ఎకరానికి 7500 రైతు భరోసా ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ పనులు మొదలుకాకముందే జూన్ లోనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆగ్రో సేవా కేంద్రాల్లో పచ్చి రొట్టె విత్తనాలు ఇవ్వడం లేదనీ,విత్తానాల కోసం రైతుల పాస్ పుస్తకాలు లైన్లో పెట్టి వేచి చూసే పరిస్థితి ఏర్పడిందన్నారు.రాష్ట్రంలో ఎక్కడ కూడా పచ్చి రొట్టె విత్తనాలు అందుబాటులో లేక రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మంత్రులు కల్లాల్లో తిరిగేవాళ్లు. ఇప్పుడు ఒక్క మంత్రి కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించడం లేదనీ మండిపడ్డారు. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందన్న విషయం తెలుసుకోవడానికి మంత్రులు కొనుగోలు కేంద్రాలను సందర్శించాలనీ సూచించారు.






## అందరికీ కొత్త రేషన్ కార్డులు


తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని కాంగ్రెస్ పార్టీ నేతలు అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే.. ప్రజాపాలనలో వచ్చిన అధికశాతం దరఖాస్తులు కూడా కొత్త రేషన్ కార్డుల గురించే కావటం గమనార్హం. ఈమేరకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ విషయంలో రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. కేవలం కొత్త వారికి ఇవ్వటమే కాదు.. పాత రేషన్ కార్డుల స్థానంలోనూ కొత్తవాటిని ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది.

తెలంగాణలో కీలక నిర్ణయాలతో పాలనతో తనదైన మార్కు చూపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇవ్వగా.. ఆ హామీని అమలు చేసే దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే ప్రజాపాలనలో కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తులు స్వీకరించింది. వీటిపైన అధికారులు స్క్రూటినీ కూడా పూర్తి చేశారు. ఈ క్రమంలోనే.. తాజాగా కొత్త రేషన్ కార్డులపైన రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియపై సుదీర్ఘ కసరత్తు చేస్తున్న ప్రభుత్వం.. రేషన్ కార్డుల రూపం మార్చాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. పాతవాటి స్థానంలో కొత్తవి జారీ చేయాలని నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. లోక్ సభ ఎన్నికల కోడ్ పూర్తయిన వెంటనే.. ఇందుకు సంబంధించిన కసరత్తును వేగవంతం చేయనుంది. ఆరోగ్యశ్రీ కార్డు పరిమితి గతంలో ఉన్న 5 లక్షలను రేవంత్ సర్కార్.. పది లక్షలకు పెంచిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో.. పాత ఆరోగ్యశ్రీ కార్డుల స్థానంలో కొత్తవి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90 లక్షల ఆహార భద్రత కార్డులు ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో రేషన్ కార్డ్ ఓ చిన్న పుస్తకం తరహాలో పంపిణీ చేశారు. కాగా.. ఇప్పుడు వీటిని మార్చాలని ప్రభుత్వం సూచనాప్రాయంగా నిర్ణయించింది. గతంలో ఉన్న ఆహారభద్రత కార్డుల స్థానంలో రైతుబంధు పాస్ బుక్ సైజులో రేషన్ కార్డులు జారీ అయ్యాయి. ముందువైపు కుటుంబ సభ్యుల గ్రూప్ ఫోటో, కింద కుటుంబ సభ్యుల వివరాలు ఉంటే.. వెనకవైపు చిరునామా, ఇతర వివరాలు ఉండేవి. ఆ తర్వాత రేషన్ కార్డుల స్థానంలో ఆహార భద్రత కార్డులు వచ్చాయి. ఒక పేజీతో ఒక వైపే ఉండే ఈ కార్డులో యజమాని, కుటుంబ సభ్యుల ఫోటోలు లేకుండానే కార్డుదారు, కుటుంబ సభ్యులు, రేషన్ దుకాణం కార్డు సంఖ్య మాత్రమే ఉన్నాయి. కానీ ఇప్పుడు ప్రభుత్వం మంజూరు చేయనున్న కొత్త కార్డులో ఎలాంటి వివరాలు పొందుపరచాలి అనే అంశం పైన అధికారులు కసరత్తు చేస్తున్నారు. మొత్తం కుటుంబానికి సంబంధించిన సమాచారం ఒకే కార్డులో అందుబాటులో ఉండేలాగా కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తుంది.తాజాగా జరిగిన మంత్రివర్గ సమావేశంలోనే రైతు రుణమాఫీతో పాటుగా కొత్త రేషన్ కార్డుల మంజూరు పైన నిర్ణయం తీసుకోవాలని




ప్రభుత్వం భావించింది. అయితే ఎన్నికల కోడ్ అమల్లో ఉండటం ఈసీ నుంచి తాజాగా వచ్చిన మార్గదర్శకాల మేరకు ఆ విషయాలపై ఎలాంటి చర్చ జరగలేదు. ప్రజాపాలన ద్వారా స్వీకరించిన దరఖాస్తుల్లో ఎక్కువ సంఖ్యలో కొత్త రేషన్ కార్డుల కోసమే అభ్యర్థనలు వచ్చిన విషయం తెలిసిందే. దీంతో కోడ్ పూర్తయిన వెంటనే.. ఉన్నతాధికారులతో ప్రభుత్వం ఉన్నతస్థాయి సమీక్ష ఏర్పాటుకు నిర్ణయం తీసుకోనున్నట్టు సమాచారం.

## తునికాకు వ్యాపారులు,కాంట్రాక్టర్లతో సమావేశమైన.రోహిత్ రాజు





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

తెలంగాణ ఛత్తీస్గఢ్ సరిహద్దు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలకు సంబంధించిన తునికాకు వ్యాపారులు మరియు కాంట్రాక్టర్లతో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఎస్పీ నిషేధిత సిపిఐ మావోయిస్టుల వలన తునికాకు వ్యాపారులకు ఎదురవుతున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో తునికాకు సేకరణపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీ ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని వారికి సూచించారు.ఏజెన్సీ ప్రాంతాల్లో తునికాకు సేకరణ గురించి తిరిగే వ్యాపారులు తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.నిషేధిత సిపిఐ మావోయిస్టుల గురించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు.పరోక్షంగానైనా,ప్రత్యక్షంగానైనా నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ వారికి సహకారం అందించినట్లు తెలిస్తే అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్బంగా ఎస్పీ హెచ్చరించారు.ఆదివాసీ ప్రజలకు నష్టం వాటిల్లకుండా,వారి సంక్షేమం కొరకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందని అన్నారు.

## దానవాయిపేట గ్రామం వద్ద తాలిపేరు కాలువలో పడ్డ బొలేరో వాహనం.





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

చర్ల మండలం దానవాయిపేట గ్రామం వద్ద శవంతో పాటు తాలిపేరు కాలువలో పడ్డ బొలేరో వాహనం. బూరుగుపాడు కు చెందిన వ్యక్తి మరణించడంతో వారి స్వగ్రామమైన చత్తీస్గడ్ లోని ఒక ఊరికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బొలెరోలో ఏడుగురు వ్యక్తులు ప్రయాణిస్తున్నారు.ఆ ఏడుగురికి స్వల్ప గాయాలు అయ్యాయి.క్షత గాత్రులను సత్యనారాయణ పురం వైద్యశాలకు తరలించినట్టు సమాచారం. వివరాలు తెలియాల్సి ఉంది.

## బీసీల ఐక్యత కమిటీ ఎన్నిక



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో బుధవారం రోజున బీసీల ఐక్యత కమిటీ నిర్వహించి ఏకగ్రీవంగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.. అధ్యక్షులుగా రొట్టె శ్రీధర్ ఉపాధ్యక్షులుగా భూషణ వేణి శ్రీనివాస్, సింగనీ నవీన్, ప్రధాన కార్యదర్శిగా కనపర్తి శ్రీనివాస్, కోశాధికారిగా బయ్యని అంజయ్య, సంయుక్త కార్యదర్శి కొక్కెర చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ అనుపురం చిన్న లింబాద్రిగౌడ్,లను ఎన్నుకున్నారు.. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీధర్ మాట్లాడుతూ గ్రామంలో మనమందరం ఐక్యంగా ఉండి, కలిసికట్టుగా ముందుకు పోదామని, ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు కార్యవర్గ సభ్యులు అన్ని కులాల బిసి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోవాలి

/దబ్బటి శేఖర్ ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



సమాచార హక్కు రక్షణ చట్టం 2005 యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దబ్బటి శేఖర్ మాట్లాడుతూ వరంగల్ ,ఖమ్మం ,నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు మే 27 సోమవారం రోజున జరుగుతున్న సందర్భంగా సమాజంలో అవగాహన ఉన్న వ్యక్తిని నిరుద్యోగుల సమస్యలపై పోరాడే అభ్యర్థిని ఎన్నుకోవాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని వరంగల్ ,ఖమ్మం ,నల్గొండ జిల్లాల పట్టభద్రులకు దబ్బటి శేఖర్ పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కృపఈ ప్రాంత ప్రజల మీద ఉండాలి







-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి లోని నర్సింగ్ మందిర్ లోని ఘనంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని శ్రీ లక్ష్మి నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కృప కటాక్షాలతో శంషాబాద్ మున్సిపాలిటీ, మండల ప్రజలు రాజేంద్ర నగర్ నియోజకవర్గం ప్రజానీకం సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని ఆ భగవంతుని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోలన్.సుష్మా మహేందర్ రెడ్డి, కౌన్సిలర్లు ఆయిల్ కుమార్, రేఖ గణేష్ గుప్తా, బీఆర్ఎస్ పార్టీ శంషాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షులు దూడల వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు గణేష్ గుప్తా, మహేందర్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు కొనమోళ్ళ శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# మొదటి ప్రాధన్యత ఓటుతో ప్రేమెందర్ రెడ్డిని గెలిపించాలి.ఎర్రం మహేష్







ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మొదటి ప్రాధాన్యత ఓటుతో ఖమ్మం నల్లగొండ వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్సీ కో ఆర్డినేటర్ ఎర్రం మహేష్ పిలుపునిచ్చారు.బుధవారం మండలంలోని రైసుపేట కాలనీ, విజయకాలని, పాత చర్ల, గణేష్ నగర్,చర్ల లోని పలువురు పట్టభద్రులను కలసి కర పత్రాలను పంచుతూ మొదటి ప్రధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి నిజమైన ప్రశ్నించే గొంతు అని, మండలిలోకి పంపితే గ్రాడ్యుయేట్స్ కు న్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నపై ఎన్నో ఆరోపణలు ఉన్నాయని, అది ప్రశ్నించే గొంతు కాదని అమాయకులను బెదిరించే గొంతు అని,రెండు సార్లు అవకాశం ఇచ్చినా పట్టభద్రులకు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఏమి చేయలేక పోయారని,

మళ్ళీ అలాంటి వారికి అవకాశం ఇస్తే గ్రాడ్యుయేట్స్ కి అన్యాయం జరుగుతుంది అన్నారు.గ్రాడ్యుయేట్స్ అందరూ ఆలోచించి ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ గొలకోటి త్రినాధరావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా రావు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు బిట్రగుంట క్రాంతి కుమార్, మండల అధ్యక్షుడు నక్క కన్నా రావు,ప్రధాన కార్యదర్శి పుగాకు పూర్ణ చందు,యడవల్లి శేష గిరి, చింతూరి విశ్వనాదం, చిడెం జగన్, బందా మధు,ముత్తారం శ్రీనివాసా చారి,యువ మోర్చా నాయకులు నల్లూరి ఉదయ్, గుమ్మల వేణు, దినసరపు తరుణ్ రెడ్డి,కొంగూరి రాజా,సోమరాజు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి-రేగా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యావంతుడు,మేధావి అయిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి ని పట్టభద్రులు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించే విధంగా చైతన్య పరుస్తూ ఆయన గెలుపు కోసం కార్యకర్తలు కష్టపడి పని చేయాలని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,మాజీ ప్రభుత్వ విప్,మాజీ ఎమ్మెల్యే రేగా.కాంతారావు పిలుపునిచ్చారు.

దుమ్ముగూడెం మండల కేంద్రం లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో అమలు కానీ వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు.గత ఎన్నికల్లో ఈ మండలంలో అత్యధిక మెజారిటీ ఇచ్చిన ప్రజలకు,కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.పార్టీ జిల్లా అధ్యక్షునిగా నిరంతరం అండగా ఉంటానని,విద్యావంతుడు,మేధావి,నిరుద్యోగుల సమస్యలు పట్ల పూర్తి అవగాహన ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి ని అత్యంత మెజారిటీ తో గెలిపించాలని,అవినీతి పరుడు, అయిన తీన్మార్ మల్లన్నకు తగిన బుద్ధి చెప్పే విధంగా కార్యకర్తలు పట్టభద్రుల ను చైతన్యం చేసి రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మానే.రామకృష్ణ,రావులపల్లి. రాం ప్రసాద్,మండల అధ్యక్షులు అన్నె.సత్యనారాయణ మూర్తి,కార్యదర్శి కణితి.రాముడు, ఎంపీపీ రేసు.లక్ష్మి,అధికార ప్రతినిధి ఎండి. జానీ పాషా,ఉపాధ్యక్షులు తునికి.కామేష్,మాజీ సర్పంచ్ సోడి.జ్యోతి, సీతారాం సరియం.భూక్యా చందు. పిఎసిఎస్ డైరెక్టర్ బొల్లి వెంకట్రావు.కణితి లక్ష్మణుడు. కొత్తూరు సీతారామారావు,తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనం ఓ మధురానుభూతి





ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ మండలంలోని వీరాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో1984-86 విద్యా సంవత్సరంలో 4వ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు బుధవారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఒకరినొకరు అలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేచుకున్నారు.బాల్యంలో విద్యాబుద్ధులు నేర్పిన తొలి గురువు ప్రభుత్వ ఉపాధ్యాయులు నందెల్లి మదన్మోహన్ రావు దంపతులను పూజించి శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపకను అందజేసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. పూర్వ విద్యార్థులు ఒకే చోట చేరడంతో పాఠశాల ఆవరణమంతా సందడి నెలకొంది.ఇకనుంచి అందరం కలిసి మెలిసి ఉండాలంటూ ఒకరినొకరు ఫోన్ నెంబర్లు మార్చుకోవడంతోపాటు వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసుకుని ఈ మధుర జ్ఞాపకాలను తమ తమ సెల్ ఫోన్లలో బంధించుకున్నారు. అనంతరం అందరు కలిసి సహపంక్తి భోజనం చేసి తదుపరి ఆటపాటలతో ఉల్లాసంగా ఉత్సవంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దుంపల స్వామిరెడ్డి, సోమ నర్సారెడ్డి, సుంకెసాని శోభరాణి,నీలి మహేందర్,నీలి నారాయణ, సర్దార్,సోమ నరేందర్, కనికరపు స్వామి,మోతె రాజం,శ్రీరాముల రవీందర్,చెదల శంకర్,నీలి మహిపాల్,షేక్ ఇబ్రహీం,ఎర్రోళ్ల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# తండాలపై చిన్నచూపు...

గిరిజన తండాలపై విద్యుత్ ఏఈ నిర్లక్ష్యం సరికాదు

తాండలలో విద్యుత్ పోకుండా స్తంభాలకు సంబంధించిన వైర్ వెంటనే వేయాలి

కులగచర్ల విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ఆందోళన. ఏఈ సాయి కృష్ణకు వినతి పత్రం

పిఎస్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్,బిజెపి జిల్లా నాయకులు చిపిరి రాములు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఘనపూర్ గ్రామ పంచాయతీ అనుబంధ తండాలు సుబ్యా నాయక్ తండ,సక్రియ నాయక్ తండ,గోప్యానాయక్ తండ లో గిరిజనులు కరెంటు లేక సమయానికి విద్యుత్ కోతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పిఎస్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్,బిజెపి జిల్లా నాయకులు చిపిరి రాములు సమక్షంలో మండల కేంద్రంలో విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ఆందోళన చేపట్టి స్థానిక ఏఈ సాయి కృష్ణకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి ఈ సమస్య ఉందని చెప్పగా విద్యుత్ ఏఈ నిర్లక్ష్యం వహిస్తున్నాడని అన్నారు.గోప్యానాయక్ తండాలో పాఠశాలకు కరెంటు వసతి లేక గతంలో ఉన్నత అధికారుల దృష్టి కూడా తీసుకెళ్లడం జరిగింది. ప్రజాప్రతినిధుల దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది.కానీ ఈ సమస్య పరిష్కరించడం లేదు.సక్ర నాయక్ తండాలో తంబాలు వైర్లు గుడి నుంచి తండ వారకు వెయ్యిలి. తండాలో స్తంభాలు వేయాలి. అదేవిధంగా సుబ్యా నాయక్ తండాలో పుట్టపాడు లైన్తో చెట్ల మధ్యల ఉండడంతో గాలివానకు వెంటనే తెగిపోవడం కరెంటు పోవడం తీవ్ర ఇబ్బందులు నెలకొన్నాయని తెలిపారు. కరెంట్ పోకుండా ఉండాలంటే బండ వెల్కిచర్ల లైన్ కలపాలని సూచించారు.అతి దగ్గరలో ఉన్న లైన్ వదిలేసి పుట్టపాడ్ లైన్ వేసి మాకు తీవ్ర ఇబ్బందులు పడవలసిన అవసరం ఉందని అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్య పరిష్కరించాలని అన్నారు.లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ భొజ్య నాయక్,







శ్రీధర్ నాయక్,రాజ నాయక్,విజయ్,పాండే నాయక్, మైబు,కొండ నర్సింలు,రత్నమ్మ, వడితే చంద్రనాయక్,శంకర్ నాయక్, తండా మహిళలు,ఉన్నారు.

## నరేష్,కుటుంబ సభ్యులని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ రాజుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఊడల నరేష్,కొద్దిరోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించిన విషయం తెలుసుకుని ఈ రోజు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు,ఈ కార్యక్రమంలో మణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్,టౌన్ అధ్యక్షులు శివసైదులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మైనింగ్ శాఖకు రూ.50కోట్ల జరిమానా

ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి

అవినీతి ప్రభుత్వానికి గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు చెంపపెట్టు.

ఇరిగేషన్, మైనింగ్ శాఖకు రూ.50కోట్ల జరిమానా

అవినీతిపరులకు వంతపాడిన అధికారులను వదలం.

ఎన్జిటి తీర్పుని స్వాగతిస్తున్నాం.

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి.



అధికారమధంతో మానేరువాగు నుండి ఇసుక అక్రమ ఇసుక తవ్వకాలు జరిపి రూ.వేలకోట్లు దోచుకున్న గత అధికార, ప్రతిపక్ష నాయకులకు చెన్నయ్ హరిత ట్రిబ్యూనల్ న్యాయస్థానం వెలువరించిన తీర్పు చెంపపెట్టులాంటిదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయి ఇసుక మానిటరింగ్ కమిటీకి వ్యతిరేఖంగా హరిత న్యాయస్థానం తీర్పు వెలువరించిన నేపధ్యంలో బుధవారం సురేష్ రెడ్డి ఆయన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. పర్యావరణ శాఖ అనుమతులు లేకుండా మానేరువాగు వెంబడి 19ఇసుక రీచులకు సంబంధిత అధికారులు అనుమతులు ఇవ్వడాన్ని న్యాయస్థానం తప్పుపట్టినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా అధికార పార్టీ, ప్రతిపక్ష నాయకులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై అక్రమ తవ్వకాలు జరపడం పట్ల కోర్టు ఆగ్రహించిందని వివరించారు. అవినీతికి బాద్యులను చేస్తూ ఇరిగేషన్, మైనింగ్ శాఖలుకు రూ.50కోట్ల జరిమానా విధించినదని, అట్టి డబ్బులను మూడునెలల్లో గోదావరి రివర్ మేనేజిమెంటు ఖాతాలో జమచేయాల్సిందిగా న్యాయస్థానం తీర్పు వెలువరించిదన్నారు. చేతివృత్తులు చేసుకునే వారికి మాత్రమే పర్యావరణ శాఖ నుండి అనుమతులు అవసరముండదనే విషయాన్ని కోర్టు స్పష్టంగా తెలియపరిచిందని సురేష్ రెడ్డి అన్నారు. జిల్లాలో అన్ని రీచులను వెంటనే మూసివేయాలని, అవినీతిపరులపై చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా అధికారులను కోరారు. గత ప్రభుత్వం చేసిన ఇసుక మాఫియాలో ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులకు కూడా వాటా ఉందని, అవినీతిపరులకు అండగా ఉన్న అధికారలు వదిలిపెట్టబోమని సురేష్ రెడ్డి వ్యాఖ్యానించారు. మూడేళ్ళుగా ప్రాణాలకు తెగించి తాము చేస్తున్న పోరాటానికి మద్దతుగా నిలిచిన రైతులు, ప్రజలు, అభిమానులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు, మాజీ సర్పంచ్ కట్కూరి సత్యనారాయణ రెడ్డి, పార్లమెంట్ దళిత మోర్చా కోకన్వీనర్ ఈర్ల శంకర్, అమరగాని శ్రీనివాస్ యాదవ్, కందుల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల జనాభా పెరుగుదలపై ఆందోళన చెందిన "చిప్ రాయ్"

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



అమెరికన్ కాంగ్రెస్ కు చెందిన వ్యక్తి. రిపబ్లికన్ పార్టీ సభ్యుడు. అమెరికాలో ముస్లింల జనాభా పెరుగుదలపై మొట్టమొదటిసారి "చిప్ రాయ్" ఆందోళన వ్యక్త పరిచారు. అమెరికన్ సెనేట్ లో ఆయన మాట్లాడుతూ "లండన్ లో ఏమయిందో మనం మన కళ్లతో చూస్తున్నాం. అమెరికన్ సెనెట్ లో ఆందోళన వ్యక్తం చేశారు.లండన్ నగరం మొత్తాన్ని ముస్లింలు టేకోవర్ చేశారు. లండన్ లో ముస్లింలు నాయకులుగా ఎన్నికవుతున్నారు. లండన్ లో పెద్ద పెద్ద పొలిటీషన్లు అందరూ కూడా ముస్లింలే. వారు ఇప్పుడు లండన్ లో షరియా చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక మన అమెరికాలో కూడా 51.5 లక్షల మంది ముస్లింలు ఉన్నారు. వారికి 20 నుంచి 25 మిలియన్ల మంది పిల్లలు ఉన్నారు. వీరు రేపు పెరిగి పెద్దవారై మన అమెరికాను కూడా టేకోవర్ చేసుకుంటారు. ప్రభుత్వం దీనిపై ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది" అంటూ చిప్ రాయ్ రాబోయే ప్రమాదం గురించి మొదటిసారి అమెరికా సెనేట్ లో ఆందోళన వ్యక్తం చేశారు.

## గ్రామపంచాయతీల పెండింగ్ బిల్లులు
# చెల్లించిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలి

రాష్ట్ర సర్పంచుల సంఘం డిమాండ్

ప్రజా గొంతుక న్యూస్/మంథని/మే 22

తెలంగాణ వ్యాప్తంగా ఎన్నో అభివృద్ధి పనులు చేసి నేటికీ బిల్లులు అందక నానా ఇబ్బందులు పడుతున్న సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని సర్పంచుల సంఘం డిమాండ్ చేసింది. గ్రామాలలో అభివృద్ధి అనే ఆకాంక్షతో వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు, డంపింగ్ యార్డులు, సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాలువలు, వీధిలైట్ల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణ, క్రీడా ప్రాంగణాలు మొదలగు అనేక కార్యక్రమాలు విడతల వారీగా చేపట్టి ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దడంలో సర్పంచుల పాత్ర కీలకమని తెలంగాణ సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్యగౌడ్ మరియు తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహా రెడ్డి అన్నారు. ఎంతో కష్టపడి గ్రామాలను అభివృద్ధి పదంలో తీసుకెళ్లిన సర్పంచుల బిల్లుల చెల్లింపులలో గత మరియు తాజా ప్రభుత్వాలు జాప్యం వహించి సర్పంచులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తెలిపారు. పెండింగ్ బిల్లుల విషయమై ప్రభుత్వానికి పలుమార్లు వినతి పత్రాలు అందించిన కాగితానికే పరిమితమయ్యాయని అన్నారు. ఈమేరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ దగ్గర




పడుతున్న నేపథ్యంలో సర్పంచుల యొక్క పెండింగ్ బిల్లులు విడుదల చేసిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ ఎన్నికల సంఘం కమిషనరు పార్థసారథికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ప్రనిల్ చందర్, ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, సముద్రాల రమేష్, పంబ కరుణాకర్, రామకృష్ణ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఖేలో ఇండియా సెంటర్ ను సందర్శించిన డిఎస్ వై ఓ సురేష్

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్





పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలో డిఎస్ వై ఓ సురేష్ ఇండియా కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఖో ఖో సెంటర్ ను జిల్లా డిఎస్ వై ఓ సురేష్ సందర్శించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ, భారతదేశంలో ఖేలో ఇండియా కార్యక్రమంలో ఒకే ఒక కోకో సెంటర్ ను మన పెద్దపెల్లి జిల్లాకు నియమించడం మనకెంతో గర్వకారణం అని, తెలంగాణ జిల్లాలో ఉన్న అన్ని సెంటర్లలో, పెద్దపెల్లి జిల్లా సెంటర్లలోనె విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని అందరూ క్రమశిక్షణగా క్రీడా నైపుణ్యాన్ని నేర్చుకుని దేశ గర్వపడేలా మన జిల్లాకు పేరు తీసుకురావాలని మీకు కోచ్ గా అంతర్జాతీయ క్రీడాకారుడు ఉండటం మనకు గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మాజి ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శంకరయ్య , ఎం.రమేష్ పీడీ ,సెంటర్ కోచ్ గెల్లు మధుకర్ యాదవ్ ,పి ఈ టి లు ప్రణయ్, ఇక్బాల్ ,క్రీడాకారులు పాల్గొన్నారు

## మొదటి ప్రాధన్యత ఓటుతో ప్రేమెందర్ రెడ్డిని గెలిపించాలి.ఎర్రం మహేష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మొదటి ప్రాధాన్యత ఓటుతో ఖమ్మం నల్లగొండ వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్సీ కో ఆర్డినేటర్ ఎర్రం మహేష్ పిలుపునిచ్చారు.బుధవారం మండలంలోని రైసుపేట కాలనీ, విజయకాలని, పాత చర్ల, గణేష్ నగర్,చర్ల లోని పలువురు పట్టభద్రులను కలసి కర పత్రాలను పంచుతూ మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి నిజమైన ప్రశ్నించే గొంతు అని, మండలిలోకి పంపితే గ్రాడ్యుయేట్స్ కు న్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నపై ఎన్నో ఆరోపణలు ఉన్నాయని, అది ప్రశ్నించే గొంతు కాదని అమాయకులను బెదిరించే గొంతు అని,రెండు సార్లు అవకాశం ఇచ్చినా పట్టభద్రులకు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఏమి చేయలేక పోయారని, మళ్ళీ అలాంటి వారికి అవకాశం ఇస్తే గ్రాడ్యుయేట్స్ కి అన్యాయం జరుగుతుంది అన్నారు.గ్రాడ్యుయేట్స్ అందరూ ఆలోచించి ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ గొలకోటి త్రినాధరావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా రావు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు బిట్రగుంట క్రాంతి కుమార్, మండల అధ్యక్షుడు నక్క కన్నా రావు,ప్రధాన కార్యదర్శి పుగాకు పూర్ణ చందు,యడవల్లి శేష గిరి, చింతూరి విశ్వనాదం, చిడెం జగన్, బందా మధు,ముత్తారం శ్రీనివాసా చారి,యువ మోర్చా నాయకులు నల్లూరి ఉదయ్, గుమ్మల వేణు, దినసరపు తరుణ్ రెడ్డి,కొంగూరి రాజా,సోమరాజు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిద్ద హనుమాన్ దేవాలయంలో అన్నదాన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్







హనుమాన్ దీక్ష స్వాములకు బిక్షపెట్టడం వేయి జన్మల పుణ్యం యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్. బుధవారం రోజున సుల్తానాబాద్ పట్టణంలోని మార్కండేయ కాలనీలో గల పెరిగిద్ద హనుమాన్ దేవాలయంలో పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రంగంపల్లి గ్రామ కి చెందిన కొండి రమ్య-శ్రీనివాస్ దంపతులు హనుమాన్ దీక్ష స్వాములకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ, అన్ని దానాల కన్నా గొప్పది అన్నదానమని అందులో సాక్షాత్తు దేవుని మాల వేసుకుని ఉన్న స్వాములకు అన్నదానం చేయడం వేయి జన్మల పుణ్యమని ఇలాంటి కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలని అతి పురాతనమైన, పెరిగిద్ద హనుమాన్ దేవాలయంలో అన్నదాన కార్యక్రమంలో భాగ్యసములు కావాలనుకుంటే ఇక్కడున్న నిర్వాహక స్వాములను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వాములు. జి సంతోష్. నూక రాందాస్. చింతల శ్రీనివాస్,న్యాతరిమహేందర్ ,గెల్లు మధుకర్ ,న్యాతరి అంజయ్య, బొంకురి ప్రసాద్,గజబింకర సత్యం, కృష్ణ, రాజు, తదితర స్వాములు పాల్గొన్నారు.

## రాజీవ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం గ్రామానికి చెందిన షేక్ అమీర్ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై హాస్పటల్ లో వైద్యం పొందుతు మరణించారు,వారి కుటుంబ ఆర్థిక సమస్యలదృష్ట్యారాజీవ్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవ రెడ్డి సహకారం తో రాజీవ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి %వీ¬ూ% ఖ్యయుమ్ చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనా రెడ్డి,అమీర్ కుటంంబ సభ్యులకు 10,000 పదివేల రూపాయలు అందజేయడం జరిగింది,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు రాజీవ్ ట్రస్ట్ అండగా ఉంటదని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి నల్లనరసింహ,మాజీ ఎంపీటీసీ సభ్యులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ పాశం సంజయ్ బాబు,వార్డుఅధ్యక్షులు పాశం శ్రీనివాస్,నాయకులుగుండెబోయిన ఐలయ్య, ఉదరివెంకటేష్ మహాజన్,బద్రి బాలరాజు, జాజులగణేష్, పెద్దిరెడ్డి వెంకటేష్,షేక్ కరీమ్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ రామ ఎంటర్ప్రైజెస్ షాప్ ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డిరాజు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పలపట్టణకేంద్రంలోనిచౌటుప్పల్ కాంప్లెక్స్ లో సెకండ్ ఫ్లోర్ లో శ్రీ రామఎంటర్ప్రైజెస్ షాప్ ని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది.కార్యక్రమంలో కాంగ్రెస్ మండలపార్టీఅద్యక్షులుబోయదేవేందర్,బొడిగెబాలకృష్ణ,బక్కశ్రీనాథ్, గోశిక కర్నాకర్,గుడ్డేటి యాదయ్య, శీమల జగన్నాథ్, వెలువర్తి యాదగిరి, కేతరాజు అచయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించండి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నని గెలిపించాలని,యూత్ కాంగ్రెస్ నాయకులు తీగుల బాలరాజు మాట్లాడుతూ స్థానిక ప్రజా సమస్యల మీద, విద్యారంగా సమస్యల మీద పట్టభద్రుల సమస్యలపై పూర్తి విశ్లేషణ అవగాహన ఉన్న,గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టి ప్రతిపక్షంగా ఉండి కొట్లాడిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న హస్తం గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నాం.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఏకే. ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్



ప్రజా గొంతుక ప్రతినిధి/ షేక్ షాకీర్ /నల్లగొండ జిల్లా/ నాగార్జున సాగర్ నియోజక వర్గం /నిడమనూరు

నల్లగొండ జిల్లానాగార్జున సాగర్ నియెజకవర్గం

నిడమనూర్ మండలం కోటమైసమ్మ దగ్గర శ్రీ కళ ఫంక్షన్ హాల్ లో చెవుల నాగరాజు యాదవ్ -విజయ చిన్నారులు చి" చరణ్ తేజ్ -నితీష్ ల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన ఏకే ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్

ఈ కార్యక్రమంలో వారితో పాటు నాగార్జున సాగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పగడాల నాగరాజు యాదవ్,పెద్దలు జానారెడ్డి గారి పి ఎ ప్రవీణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నకిరేకంటి సైదులు,మాజీ ఉప సర్పంచ్ తుమ్మరగోటి రమేష్,శ్రీకాంత్ యాదవ్, సాయి, రాయనబోయిన వెంకన్న, పగడాల సైదయ్య యాదవ్,కిలారీ ప్రసాద్ యాదవ్,నరేష్ యాదవ్,మన్నెం కోటి, రావుల రాంబాబు, గంగుల అంజి యాదవ్, శేఖర్ గౌడ్, మోకారాల అనిల్ గ్రామ పెద్దలు మరియు యువత తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ రిటైర్మెంట్ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

**రీజనల్ గౌరవ అధ్యక్షులుగా కలవేన శంకర్**





ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల బుధవారం సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయంలో ఆర్టీసీ రిటైర్మెంట్ కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగినది ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ మాట్లాడుతూ ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల సమస్యలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని వారికి రావలసిన బెనిఫిట్స్ అన్ని కూడా తొందరగా ఇవ్వాలని చాలీచాలని పెన్షన్తో బతుకు వెల్లదిస్తున్న ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల పెన్షన్ కేంద్ర ప్రభుత్వం పెంచి వారి కుటుంబాలను ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు అనంతరం నూతన కమిటీని నిర్ణయించారుఆర్టీసీ రిటైర్డ్ కార్మిక సంఘం నూతన కమిటీ సభ్యులురీజనల్ గౌరవాధ్యక్షులుకలవేన శంకర్ అధ్యక్షులుగుండె చంద్ర మాణిక్యం కార్యదర్శి.కె యం యస్ రేడ్డి కోశాధికారి ఏ బి ముభారక్ ఎన్నుకున్నారు.ఈ.సమావేశంలో. సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ఏఐటియుసి.జిల్లా కార్యదర్శి మేకల దాసు.రాష్ట్ర కమిటీ నాయకులు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు,

## ఏ కే ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ ని కలిసిన తీన్మార్ మల్లన్న టీమ్



ప్రజా గొంతుక ప్రతినిధి/ షేక్ షాకీర్ /నల్లగొండ జిల్లా/నాగార్జున సాగర్ నియోజక వర్గం/ చనాగార్జునసాగర్ నియోజకవర్గం

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా లోని తన నివాసం లో వరంగల్, నల్లగొండ,ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న టీమ్ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇంచ్చార్జ్ సభ్యులు రవి కుమార్ ముదిరాజ్, వవ్విలా శివ ఏ కే ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టె బోయిన అనిల్ కుమార్ ని కలవడం జరిగింది.ఈ సందర్భంగా వారికి అనిల్ కుమార్ పలు సలహాలు,సూచనలు మరియు డాటని ఇవ్వడం జరిగినది మరియు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా తీన్మార్ మల్లన్న ఘన విజయం సాధిస్తారు అని తెలియజేయడం జరిగినది అనంతరం అనిల్ కుమార్ చేతులమీదుగా తీన్మార్ మల్లన్న పట్టభద్రుల ఎన్నిక కి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.

## భూతగాదాలు,కుటుంబ కలహాలతో పురుగుల మందుతాగితల్లీ,కూతురు ఆత్మహత్య...




ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

భూతగాదాలు, కుటుంబ కలహాలుఓకుటుంబంలో విషాదాన్ని నింపాయి. ఈ ఘటన జోగులాంబ గద్వాలజిల్లామానవపాడు మండల పరిధిలోని ఏ-బుడిదపాడుగ్రామంలోచోటుచేసుకుంది.

స్థానికులుతెలిపినవివరాలప్రకారం,ఏ-బుడిదపాడు గ్రామానికి చెందిన మాల నరసింహులు తన భార్యవరలక్ష్మి(39), కూతురు అనురాధ (18) భూతగాదాలు, కుటుంబ కలహాల నేపథ్యంలో మంగళవారంసాయంత్రం6.00గంటలసమయంలో ఇంట్లోపురుగుల మందు తాగారు.ఈఘటనలో వరలక్ష్మి, అనురాధ పరిస్థితి విషమించడంతో హుటాహుటిన కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అందేలోపేఇద్దరు మృతి చెందినట్లుడాక్టర్లు తెలిపారు.మాలనరసింహులుమాత్రంఆత్మహత్య చేసుకోవాలని భావించినా,,పురుగుల మందు తాగడానికి భయపడ్డాడు. అయితే తన కళ్ళ ముందే భార్య, కూతురు చనిపోవడంతో కుప్ప కూలిపోయాడు. గత కొన్ని రోజులుగా అన్నదమ్ములకు మధ్య భూతగాదాలుఉన్నాయి. ఎన్నోసార్లు ఒకరిపై ఒకరుదుర్భాషలాడుకోవడంగొడవలుచేసుకున్నట్లు తెలిసింది. అయితే కూతురు,కొడుకుచదువు కోసం పెళ్లి కోసం చాలా ఇబ్బందులకుగురవుతున్నామని,తమకువారసత్వంకిందఇచ్చినభూములు సీలింగ్ ఉండడంతో ఎవరు కొనడం లేదని భావించి ఎన్నోసార్లు అన్నదమ్ములతో మాల నరసింహులుప్రాధేయపడ్డాడు. తనకుటుంబానికి ఎవరూ సహకరించడం లేదనిభావించిమంగళవారం కుటుంబసభ్యులు చనిపోవాలని పురుగుల మందు సేవించినట్లు స్థానికులు తెలిపారు. ఘటనలో తల్లి కూతురు మృతి చెందారు. కొడుకు హైదరాబాద్లోచదువుకుంటున్నట్లు తెలిసింది. ఘటనతో గ్రామంలో తీవ్రవిషాదఛాయలుఅలుముకున్నాయి.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఏకే. ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్





ప్రజా గొంతుక ప్రతినిధి/ షేక్ షాకీర్ /నల్లగొండ జిల్లా/ నాగార్జున సాగర్ నియోజక వర్గం /నిడమనూరు

నల్లగొండ జిల్లానాగార్జున సాగర్ నియెజకవర్గం

నిడమనూర్ మండలం కోటమైసమ్మ దగ్గర శ్రీ కళ ఫంక్షన్ హాల్ లో చెవుల నాగరాజు యాదవ్ -విజయ చిన్నారులు చి" చరణ్ తేజ్ -నితీష్ ల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన ఏకే ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్

ఈ కార్యక్రమంలో వారితో పాటు నాగార్జున సాగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పగడాల నాగరాజు యాదవ్,పెద్దలు జానారెడ్డి గారి పి ఎ ప్రవీణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నకిరేకంటి సైదులు,మాజీ ఉప సర్పంచ్ తుమ్మరగోటి రమేష్,శ్రీకాంత్ యాదవ్, సాయి, రాయనబోయిన వెంకన్న, పగడాల సైదయ్య యాదవ్,కిలారీ ప్రసాద్ యాదవ్,నరేష్ యాదవ్,మన్నెం కోటి, రావుల రాంబాబు, గంగుల అంజి యాదవ్, శేఖర్ గౌడ్, మోకారాల అనిల్ గ్రామ పెద్దలు మరియు యువత తదితరులు పాల్గొన్నారు

## హనుమాన్ స్వాములకు భిక్ష ఏర్పాటు చేసిన ముస్లిం సోదరుడు



ప్రజాగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్:

- వెల్లి విరిసిన మత సామరస్యం
-హనుమాన్ స్వాములకు భిక్ష ఏర్పాటు చేసిన ముస్లిం సోదరుడు
- భిన్నత్వంలో ఏకత్వం అని చాటిన ఆటో డ్రైవర్
- గత 8సంవత్సరాలుగా స్వాములకు భిక్ష ఏర్పాటు

జమ్మికుంట లో లౌకికవాదం, మతసామరస్య పరిరక్షణలో దేశానికే మన రాష్ట్రం ఆదర్శం. మరీ ముఖ్యంగా పల్లెల్లో ముస్లింలు, హిందువులు అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉంటారు... ఎవరికి కష్టం వచ్చినా.. ఒకరికొకరు అండగా ఉంటారు. హిందువుల పండుగల్లో ముస్లింలు.. ముస్లిం ప్రార్థనల్లో హిందువులు పాల్గొంటారు...హిందూ ముస్లిం భాయి భాయి అని మరోసారి రుజువు అయింది. బుధవారం ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో వృత్తి రీత్యా ఆటో డ్రైవర్ మహమ్మద్ సందాని హనుమాన్ మాలదారులకు భిక్ష ఏర్పాటు చేసి మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారు. ఈ సందర్భంగా సందాని మాట్లాడుతూ%ఔ% సిరిసేడు లో హిందూ ముస్లింలు సోదర భావంతో ఉంటామని హనుమాన్ మాలాదారులకు భిక్ష ఏర్పాటు చేయడం సంతృప్తిని ఇస్తుందన్నారు. పేద కుటుంబానికి చెందిన వాడనైన గత ఎనిమిది సంవత్సరాలుగా హనుమాన్ మాల ధారణ స్వాములకు భిక్ష ఏర్పాటు చేస్తున్నానని.. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో తన కుటుంబం చల్లగా ఉంటుందని ఆర్థికంగా ఎదుగుతూ ఆరోగ్యకరంగా ఉంటున్నామని తెలిపారు.. హనుమాన్ స్వాముల సమక్షంలో శ్రీ అపర్ణ సోమేశ్వర స్వామి ఆలయం లో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు,భజనలు చేసి అనంతరం పాఠశాల మైదానంలో సుమారు 100 హనుమాన్ భక్తులకు 5రకాల వంటకాలు చేసి భిక్ష ఏర్పాటు చేశామని తాను స్వయంగా భక్తులకు భిక్ష వడ్డన చేయడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు..అనంతరం స్వాముల తో తన పిల్లలతో కలిసి భిక్ష చేశారు... గత కొన్ని సంవత్సరాలుగా కులమతాలకు అతీతంగా హనుమాన్ భక్తులకు భీక్ష ను ఏర్పాటు చేస్తున్న ఆటోడ్రైవర్ మహమ్మద్ సందాని ని గ్రామ ప్రజలు హనుమాన్ భక్తులు అభినందించారు..

# అమ్మ తోడు మీకోసం పనిచేస్తా..ఒక్కసారి గెలిపించండి

**-నా మీద ఉన్న కేసుల్లో ఒకటి నిరూపించిన అమరవీరుల స్తూపం వద్ద ఉరి వేసుకుంటా**
**-ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న**

తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లపాటు కేసీఆర్ చేసిన అవినీతి, అక్రమాలు ఎండగడుతూ, ప్రజల సమస్యల కోసం నిరంతరం ప్రజల మధ్యన ఉండి పోరాటాలు చేశానని, అందుకే నా మీద అక్రమ కేసులు పెట్టారని, నా మీద ఉన్న కేసుల్లో ఒక్కటి నిరూపించిన అమరవీరుల స్థూపం వద్ద ఉరివేసుకుంటానని, తల్లిదండ్రుల మీద ఒట్టేసి చెబుతున్నా.. మీ కోసం.. మీ సమస్యల కోసం పనిచేస్తానని ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అన్నారు. మంగళవారం కొత్తగూడెంలో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మనం గెలిస్తే ఏం చేస్తామో మనం ప్రజలకు చెప్తుంటే. బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకు నినాదం లేకుండా పోయిందని అన్నారు. బీజేపీ పార్టీ అభ్యర్థికి మద్దతు కరువు అయ్యిందన్నారు. బీజేపీ ప్రభుత్వం 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తా అన్నారు. ప్రభుత్వ సంస్థలు ప్రైవేట్ పరం చేసి కోటి ఉద్యోగాలు ఊడగొట్టిన ఘనత మోడీ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు కేసులు పెట్టిందని, నా మీద ఉన్న ఒక్క కేసు నిరూపించగలరా అని ప్రశ్నించారు. పదేళ్లు సంపద లూటీ చేసి, ప్రజలను దగా చేసి మళ్ళీ ఓట్లు అడిగే హక్కు బిఆర్ఎస్ కు లేదని, ఒక్క అవకాశం ఇయ్యండి. నిరుద్యోగులకు, ఉపాధ్యాయులకు.. అన్ని అన్ని రంగాల వారికి మీ వాడిలా పనిచేస్తానని తెలిపారు.



**మొదటి ప్రాధాన్యత ఓటు ఇవ్వాలి**

మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుగా పేరున్న తీన్మార్ మల్లన్నకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. శాసనమండలిలో నిరుద్యోగుల పక్షాన ఉద్యోగుల పక్షాన మాట్లాడే గొంతుక తీన్మార్ మల్లన్న అని అన్నారు. బీజేపీ మతతత్వ పార్టీ, కులాల మధ్య, ప్రాంతాలు, వ్యక్తుల మధ్య చిచ్చుపెట్టే విధంగా ప్రవర్తిస్తోందని, దేశ సంపదను కొందరి వ్యక్తుల కోసం దోచిపెట్టే విధంగా చేస్తున్నారని అందుకే ఈ ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. దేశ సమైక్యతకు బీజేపీ ప్రమాదంగా మారిందన్నారు. ఈ తరుణంలో ప్రతిపక్ష ఐక్యత కీలకంగా మారింది. తీన్మార్ మల్లన్న గెలుపు ద్వారా ప్రజల గొంతు చట్ట సభల్లో అవసరం చట్ట సభల్లో బలమైన అభ్యర్థుల గెలుపు ద్వారా జిల్లా అభివృద్ధి విస్తరిస్తుంది. విశాల దృక్పథంతో ఎంపీ ఎన్నికల్లో పనిచేసిన వామపక్షవాదులు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో అదే స్ఫూర్తితో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె షాబీర్ భాష మాట్లాడారు. తుళ్లూరు బ్రహ్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఆళ్ల మురళి, తూము చౌదరి, ఊకంటి గోపాలరావు, కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, జమలయ్య ముఖ్య శ్రీనివాస్ వీరబాబు, కోనేరు చిన్ని, ఎడవల్లి కృష్ణ, జేవిఎస్ చౌదరి, టీజేఎస్ శివప్రసాద్, టీపీసీసీ సభ్యులు ఖమ్మం ఎమ్మెల్సీ కో–ఆర్డినేటర్ నాగ సీతారాములు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోటా దేవి ప్రసన్న, సీపీఐ, సలిగంటి శ్రీనివాస్, సీపీఐ(ఎం) బ్రహ్మచారి, లిక్కి బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు కనీస వేతనం రూ.600 ఇవ్వాలి

**-200 రోజుల పని దినాలు కల్పించాలి**
**-పట్టణంలో అర్హులైన వారందరికీ జాబ్ కార్డులు ఇవ్వాలి**
**-వ్యకాస జిల్లా అధ్యక్షులు మచ్చా**
**-ఉపాధి కార్డుల కోసం మండల అధికారులకు వినతి**

ఉపాధి పని చేస్తున్న కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి రూ.600 ఇవ్వాలని, 200 రోజులు పని దినాలు కల్పించాలని, అర్హులైన వారందరికీ ఉపాధి జాబ్ కార్డులు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆ సంఘం పట్టణ స్థాయి జనరల్ బాడీ సమావేశం సావిత్రి అధ్యక్షతన చంద్రరావు భవన్ నందు మంగళవారం జరిగింది. ఈ జనరల్ బాడీ సమావేశంలో మచ్చా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి పనులకు నిధుల కేటాయింపు తగ్గిస్తూ కోత విధిస్తోందని అన్నారు. మే నెల మండుటెండలో ఉపాధి కార్మికులు పనిచేస్తున్న సరియైన వేతనాలు రావడం లేదని, ఉపాధి కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజువారి కూలీ రూ.600 ఇవ్వాల న్నారు. వ్యవసాయ కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.12 వేల పథకాన్ని వెంటనే అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం మండల స్పెషల్ ఆఫీసర్ కార్యాలయానికి వెళ్లి జాబు కార్డులు లేని కూలీలకు వెంటనే జాబ్ కార్డులు ఇవ్వాలని, కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి, ఉపాధి కూలీలు కోర్స రమణ, కోలా గంగా, ఆది, శ్రీనివాస్, పోసాలు తదితరులు పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్న గెలుపునకు సంపూర్ణ సహకారం అందిస్తాం

**-సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కనకయ్య**

ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న గెలుపుకు సంపూర్ణ సహకారం అందిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల సీపీఐ(ఎం), సీపీఐ, టీజెఎస్ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపును కాంక్షిస్తూ కొత్తగూడెం పట్టణంలో క్లబ్‌లో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో కనకయ్య మాట్లాడారు. సీపీఐ(ఎం), ప్రజా సంఘాలు తీన్మార్ మల్లన్న గెలుపుకు సంపూర్ణ సహకారం అందిస్తారాని చెప్పారు. ఇప్పటికే పార్టీ, ప్రజా సంఘాలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నాయని తెలిపారు. పట్టభద్రులు తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పట్టభద్రుల సమస్యలపై తీన్మార్ మల్లన్న శాసన మండలిలో భవిష్యత్తులో కొట్లాడతారని ఆశిస్తున్నామన్నారు. దేశంలో నిరుద్యోగం తారాస్థాయికి చేయడానికి బీజేపీ అనుసరిస్తున్న విధానాలే కారణంమని, మోడీ హామీ ఇచ్చిన ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థిని ఓడించండి, బీజేపీని ప్రతిఘటించేందుకే కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చినట్లు స్పష్టం చేసినారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, అభ్యర్థి తీన్మార్ మల్లన్న, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లిక్కి బాలరాజు, కె.బ్రహ్మాచారి, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డారవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.వీరభద్రం, వివిధ పార్టీ శ్రేణులు, సానుభూతి పరులు పట్టభద్రులు పాల్గొన్నారు.



# పంట వ్యర్థాలు కాల్చివేత అనర్థం

**-సాగు భూముల్లో సారం కోల్పోయే ప్రమాదం**
**-మిత్ర పురుగులు మరణిస్తే పంట భూమికి నష్టం**
**-సేంద్రియ ఎరువుల వినియోగమే శ్రేష్టం**
**-భూమి సారం పెంపుదలే దిగుబడులకు సరైన మార్గం**

మండలంలోని, పల్లెల్లో 80% మంది వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తున్నారు. కుటుంబం సాగాలంటే పంటల సాగే మేలని రైతాంగం పంటల సాగు రణం చేస్తుంది. పంటల సాగు ఇప్పటికే విచ్చలవిడిగా వినియోగిస్తున్న రసాయనిక ఎరువులతో సాగు భూమి రోజురోజుకు తన సారాన్ని కోల్పోతోంది. ఈతరుణంలో రైతుల తమ పంటల వ్యర్థాలను చేలలోనే కాల్చుడంతో మరింత ప్రమాదం ఏర్పడుతుంది. పంటలకు మేలు చేసే పురుగులు భూమిలో నివసిస్తుంటాయి. పంటల సాగు సమయంలో అవి మేల్కొని విత్తనాలను, వేర్లను ఆశించే, క్రిమికీటకాలను సంహరించి ఆరగిస్తుంటాయి. ఇలా మిత్ర పురుగులు పంటలకు ఎంతో మేలు చేకూరుస్తాయి. కానీ, సహజంగానే వేసవిలో రైతులు పంటల వ్యర్థాలను చేలో ఒక చోటకు చేర్చి కాల్చి వేస్తుంటారు. కొన్ని పంటల వ్యర్థాలనైతే ఎక్కడివి, అక్కడే ఉంచి నిప్పంటిస్తారు. దీంతో, ఆ మంటలు చేను అంతట విస్తరించడంతో సాగు భూమిలో అన్నిచోట్ల ఉన్న మిత్ర పురుగులు చనిపోతున్నాయి. దీంతో తదుపరి సాగు సమయంలో క్రిమికీటకాలు తెగుళ్లు ఎక్కువై పంటల దిగుబడి గణనీయంగా తగ్గిపోతుంది. తద్వారా రైతులు ఎంతగా శ్రమించినప్పటికీ ఆర్థికంగా నష్టపోతున్నారు.

**ఇలా చేస్తే మేలు..,!**

పంటల దిగుబడి పెరగాలన్న, చీడపీడలు ఆశించకుండా ఉండాలన్న, ముఖ్యంగా సాగు భూమి సారవంతమైనదై ఉండాలి. బలమైన ఖనిజ లవణాలు, పంటలకు మేలు చేసే మిత్ర పురుగులు పుష్కలంగా ఉండేలా చూసుకోవాలి. అందుకోసం పంటలు అయిపోయిన తర్వాత, వ్యర్థాలను తొలగించాలి తప్ప కాల్చకూడదని నిపుణులు చెబుతున్నారు. వేసవిలో తొలగించడం సాధ్యం కాకపోతే, తొలకరి రోజుల్లో భూమి తడిసిన తర్వాత పూర్తిగా తీసివేయాలి. లేదంటే, నీళ్లు పెట్టి కుళ్ళిన తర్వాత భూమిలో కలయదున్నాలి. మరి ముఖ్యంగా వేసవిలో పశువుల పెంటను చేలల్లో తోలాలి. పచ్చి రొట్టెను పెంచాలి. గొర్రెలు, మేకల వంటి జీవాలను పొలంలో ఎక్కువ రోజులు ఉంచాలి. వాటి పెంట భూమికి ఎక్కువ మేలు చేస్తుంది. అలాగే వేప, కషాయాలు గోమూత్రాలు, పంచామృతాలు వంటివి కూడా వినియోగించాలి. దీంతో భూసారం మరింతగా వృద్ధి చెందుతుంది. పంటల దిగుబడులు గణనీయంగా పెరుగుతాయి.



**భూసారం పెంచుకుంటేనే అధిక దిగుబడులు : ఏవో, ఎం.రాధ, ముదిగొండ**

అవగాహన లేమి, తక్కువ శ్రమ వంటి కారణాల వల్ల, కొందరు రైతులు తమ చేలల్లోని పంట వ్యర్థాలకు నిప్పు పెడుతున్నారు. దీంతో పంటలకు మేలు చేసే మిత్ర పురుగులు సాగు భూమిలో చనిపోతున్నాయి. ఫలితంగా సాగు దిగుబడులు తగ్గిపోతున్నాయి. అయితే దిగుబడులను కృత్రిమంగా పెంచుకోవడం కోసం చాలామంది రైతులు రసాయనిక ఎరువులు అధిక మోతాదులో వినియోగిస్తున్నారు. ఇది సాగు భూమికి మరింత నష్టం చేకూరుస్తుంది. అందుకనే చేలల్లోనే పంట వ్యర్థాలకు రైతులెవరు నిప్పు పెట్టొద్దు. సేంద్రీయ ఎరువులను విరివిగా వినియోగించాలి. ఇలాంటి పద్ధతుల్లో భూసారాన్ని పెంచుకుంటేనే అధిక దిగుబడులు వస్తాయి.

## నిరుపేద కుటుంబానికి సహాయం..



భువనగిరి మండలంలోని చీమల కొండూరు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బిట్కూరి మనోహర్ ఇటీవలనే చనిపోగా నిరుపేద కుటుంబానికి 50 కిలోల బియ్యం, ఆర్థిక సహాయాన్ని మంగ జమాల్ లక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ చిన్నం శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వంతు సహకారంగా బియ్యం అందజేసినట్లు తెలిపారు. గ్రామంలో మంగ జమాల్ లక్ష్మీ ఫౌండేషన్ ద్వారా సహాయ కార్యక్రమాలు కొనసాగించనున్నట్లు తెలిపారు.

## కట్టెబోయిన అనిల్ కుమార్ ను కలిసిన తీన్మార్ మల్లన్న టీమ్



ఏకే పౌండేషన్ ఛైర్మెన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కట్టేబోయిన అనిల్ కుమార్ ను హాలియా లోని తన నివాసంలో బుధవారం వరంగల్, నల్లగొండ,ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న టీమ్ సభ్యులు నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇంచ్చార్జ్ సభ్యులు రవి కుమార్ ముదిరాజ్, వవ్విలా శివ కలిశారు. ఈసందర్భంగా మల్లన్న టీమ్ బృందానికి అనిల్ కుమార్ పలు సలహాలతోపాటు సూచనలు చేశారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా తీన్మార్ మల్లన్న ఘన విజయం సాధిస్తారని అన్నారు. అనంతరం అనిల్ కుమార్ చేతులమీదుగా తీన్మార్ మల్లన్న పట్టభద్రుల ఎన్నిక కి సంబందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.

## ప్రారంభమైన లక్ష్మీనరసింహస్వామి జయంతి ఉత్సవాలు



మండలం లోని నాగార్జున సాగర్ పైలాన్ కాలనీలోని లక్ష్మీ నరసింహ స్వామి జయంతి ఉత్సవాలను బుధవారంఘనంగాప్రారంభించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు ఉప్పల శ్రీపాద శాస్త్రి మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా లక్ష్మి నరసింహ స్వామి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఉదయం గణపతి పూజా కార్యక్రమంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. గురువారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ సామనరసింహ, తమ్మిశెట్టి నరసింహారావు , శంకర్అయ్యప్ప, శంకర్ సాయిబాబా, దోసపాటి లక్ష్మమ్మ, బాలయ్య, శ్రీను, వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి గెలుపు కోరుతూ ప్రచారం



నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గం నుండి పట్టభద్రుల అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు కొరకు సత్తుపల్లి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదేశాల మేరకు కల్లూరు అంబేద్కర్ నగర్ నందు గడపగడపకూ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ప్రచారం కంటే ముందుగా స్థానిక సీఎస్ఐ చర్చి నందు రాకేష్ రెడ్డి గెలుపు కోసం ప్రత్యేక ప్రార్ధనలు ఏర్పాటు చేశారు. చంద్రుపట్ల గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి గెలుపు కోసం కాటంనేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు పట్టణ బాధ్యులు పేడకంటి రామకృష్ణ, మేకల కృష్ణ, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, ఉబ్బన వెంకటరత్నం, రాచమల్ల నాగేశ్వరరావు, బి.వి, సోషల్ మీడియా అధ్యక్షులు సిహెచ్ కిరణ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ రావుఫ్, అజ్మీర జమలయ్య, కాసిమల్ల పావనం, మేకల అంజి, ఇంతియాజ్, తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

ప్రజా గొంతుక



## అలంపూర్,సబ్-డివిజన్ విద్యుత్,శాఖవారివిజ్ఞప్తి

**నాణ్యమైన,నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగింపుకొరకువిద్యుత్, సరఫరాలోఅంతరాయం...**

ప్రజా గొంతుక న్యూస్‌జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.



జోగులాంబగద్వాలజిల్లా అలంపూర్ సబ్ డివిజన్ విద్యుత్ శాఖ పరిధిలో

మే 23.2024 గురువారం నఉదయం07:00గంటల నుంచి10:00గంటలవరకు 33 కె.వి శాంతినగర్ -2 ఫీడరు పరిధిలో ప్రతివర్షాకాలపుబుతుపవనాలకు ముందస్తుగా చేపట్టేమరమ్మత్తుపనుల్లో భాగంగాఒరిగినవిద్యుత్,స్థంబాలనుసరిచేయు పనులు మరియు మిడిల్,పోల్స్ఎత్తేపనులు అలాగే లైన్లను తాకే చెట్లకొమ్మలనుతొలగించే పనులుచేయటంజరుగుతుంద నీ విద్యుత్ శాఖ ఏడిఈ సయ్యద్ చిన్న మక్బుల్ భాష పత్రికా ప్రకటనలోతెలియజేశారు.కావున33/11కెవిమానవపాడు, కలుకుంట్ల సబ్-స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన విద్యుత్ వినియోగదారులకు ఉదయం 07:00 నుంచి 10:00 గంటల వరకు విద్యుత్,సరఫరాలోఅంతరాయంఉంటుందని ఏడిఏ మక్బుల్ భాష తెలియచేశారు.కావు పైన తెలిపిన సమయాలలో విద్యుత్తు అంతరాయమునకు ,విద్యుత్,వినియోగదారులు,ప్రజలువిద్యుత్,శాఖ అధికారులకుసహకరించగలరనీఆయనతెలియజేశారు.

## శాసన మండలిలో ప్రశ్నించే గొంతుకను గెలిపించండి



**-అనేక సంవత్సరాలుగా సిద్ధాంతం కోసం పనిచేస్తున్న నాయకుడు ప్రేమేందర్ రెడ్డి**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పట్టభద్రుల ఎన్నికల కాలేజీ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఇంచార్జినెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:

వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మద్దత్తుగా వరంగల్ లోని వివిధ కాలేజీ స్కూల్ లలో కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వేంకటరమణ రెడ్డితో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కాలేజీ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఇంచార్జి నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,గౌతమ్ రావు ,గిరివర్ధన్ రెడ్డిలు మేధావులను కలిసి బీజేపీ కి సంపూర్ణ మద్దత్తు ఇవ్వమని కోరారు.ఈ సందర్బంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో మేధావులు అలోచించి ఓటు వేయాలని,ప్రశ్నించే గొంతుకను శాసనమండలి పంపాలని అన్నారు.గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి విద్యార్థి దశనుండి 40సంవత్సరాలుగా పార్టీ సిద్ధాంతం కోసం పని చేస్తున్నారని అన్నారు. ప్రేమేందర్ రెడ్డికి మేధావులందరు సంపూర్ణ మద్దత్తు ఇచ్చి గెలిపించాలని,నిరంతరం సమస్యలపై పోరాటం చేసే నాయకుడు ప్రేమేందర్ రెడ్డి అని అన్నారు.

## రుణమాఫీ చేస్తామని రైతులను మోసం చేస్తున్నారు

**సెంట్రల్ ఫిలిం బోర్డ్ మెంబర్ ఇస్లావత్ శీను నాయక్**

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**



రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ నేతలు రైతులను మోసం చేస్తున్నారని సెంట్రల్ ఫిలిం బోర్డ్ మెంబర్ ఇస్లావత్ శీను నాయక్ విమర్శించారు. డిసెంబర్ 9నే రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి.. ఇప్పుడు ఆగస్టు 15లోగా అమలు చేస్తామని అంటున్నారని ఎద్దేవా చేశారు. సన్న వడ్లకే బోనస్ అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారన్నారు. రాష్ట్రంలో 80 శాతం దొడ్డు వడ్లనే పండిస్తారని చెప్పారు. చాలా తక్కువ మంది రైతులే సన్న రకం పండిస్తారని తెలిపారు.

"దొడ్డు వడ్లను కొనుగోలు చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. వాటిని కొనేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటి? ఈ ప్రభుత్వం బోనస్ పేరుతో అన్నదాతలను మోసం చేసింది. కేంద్రం అన్ని రకాలుగా వారికి అండగా ఉంది. రబీ సీజన్‌లో పెద్ద మొత్తంలో ధాన్యం సేకరించాలని కేంద్రం ఒప్పందం కుదుర్చుకుంది. గతంలో భారాస, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నాయి. ధాన్యం తడిచి మొలకెత్తుతున్నా, కొనుగోలు కేంద్రాలకు తరలించి వారాలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదు. మార్కెట్‌యార్డుల వద్ద అన్నదాతలు పడిగాపులు కాస్తున్నారు. నిన్న 75 వేల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే కొనేందుకు మరో 2 నెలలు పడుతుంది. వర్షాలు పడి ధాన్యం మొలకలు వస్తుంటే బాధ్యులు ఎవరు?" అని సెంట్రల్ ఫిలిం బోర్డ్ మెంబర్ ఇస్లావత్ శీను నాయక్ ప్రశ్నించారు.

## మండల కేంద్రానికి తాండూర్ ఎమ్మెల్యే రాక

**శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి సన్నిదానంలో గిరి ప్రదక్షణ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొంటారు**

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల పరిధిలోని శ్రీ ఏకశీల పర్వతంగా పిలువబడే పాంబండ పుణ్యక్షేత్రం శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి సన్నిధానంలో గిరి ప్రదిక్షణ కార్యక్రమంలో తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొంటున్నారు. ప్రతి నెల పౌర్ణమి నాడు జరగబోయే గిరి ప్రదక్షణ కార్యక్రమంలో భక్తులు ఏ విధంగా అయితే అధిక సంఖ్యలో పాల్గొంటారో అదేవిధంగా నేటి గిరి ప్రదక్షణ కార్యక్రమంలో భక్తులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,మనోహర్ రెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# అర్హులకు "డబుల్" ఇండ్లు అందని ద్రాక్షేనా?

- బూజునూర్ లో నిర్మాణం పూర్తయి రెండేళ్లు గడుస్తున్న వైనం
- పంపిణీ జరగకపోవడంతో ఇండ్లను ఆక్రమించుకుంటున్నారు
- పట్టించుకోని స్థానిక ప్రజాప్రతినిధులు
- ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభం ఎప్పుడో?
- ఇండ్ల మధ్యలో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం బోర్డు

ప్రజాగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్:

దేవుడు కనికరించినా పూజారి వరం ఇవ్వని చందంగా ఇల్లందకుంట మండలం బూజునూర్ గ్రామంలోని "డబుల్ " ఇండ్ల పంపిణీ వ్యవహారం మారింది. ఇండ్ల నిర్మాణం పూర్తయి దాదాపు రెండేళ్లు గడుస్తున్నా పంపిణీకి నోచుకోకపోవడంతో ఇతరులు ఇండ్లను ఆక్రమించుకుంటున్నారు. గత బీఆర్ ఎస్ సర్కార్ హయాంలోనే హౌసెస్ కన్స్ట్రక్ట్ అయి రెడీగా ఉన్నప్పటికీ ఇండ్ల పంపిణీ అర్హులకు అందని ద్రాక్ష గానే మారింది. అర్హులైన లబ్ధిదారులకు అందాల్సిన ఇండ్లు అందడం లేదని పలువురు వాపోతున్నారు. డిస్ట్రిబ్యూషన్ జరగకపోయినా కొందరు ఇండ్లను ఆక్రమించుకొని దర్జాగా రెండు తాళాలు వేసుకొని నివాసంగా మార్చుకోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత ఆఫీసర్లు దృష్టిసారించి అర్హులకు ఇండ్లు పంపిణీ చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు. లేదంటే ఇండ్ల మధ్యలో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి.. అసాంఘిక కార్యకలాపాలకు ఇండ్లు అడ్డాగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం గురించి పట్టించుకునే నాథుడే లేడా?

బూజునూర్ గ్రామ పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం పూర్తయి రోజులు గడుస్తున్న దానిని అందుబాటులోకి తీసుకొచ్చే నాదుడే కరువయ్యాడని స్థానికులు



చెబుతున్నారు. ప్రజలకు ఆరోగ్య వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సంబంధిత శాఖ అధికారులపై స్థానిక ప్రజా ప్రతినిధులు ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. అలంకారప్రాయంగా మారిన పీహెచ్ సీ ని త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు. గ్రామంలోని ఇండ్ల మధ్యలో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం బోర్డు ఉండటం చూసి స్థానికులు ఆశ్చర్యపోతున్నారు. ఇండ్ల మధ్యలో బోర్డు ఉండటం ఏంటని ప్రశ్నిస్తున్నారు.

## జూన్ 2 న తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం అధికారికంగా సన్మానించాలి

భువనగిరి మే 22 ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేకమంది బలిదానా చేశారని ఉద్యమకారులు త్యాగాలు చేసి జైలు.జీవితాలను అనుభవించారాని అలాంటి వారిని గుర్తించి జూన్ రెండు నాడు ప్రభుత్వం అధికారికంగా అన్ని మండల కేంద్రాలలో సన్మానించాలని తెలంగాణ ఉద్యమకారుల. ఫోరం. ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్.ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే జూన్ 2న స్వతంత్ర సమరయోధులు లాగానే గుర్తించి గుర్తింపు కార్డు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఆర్ గ్యారంటీలలో. నాలుగవది ఉద్యమకారులకు ఇచ్చిన హామీని 250 గజాల ఇంటి స్థలంతో పాటు 25 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:

డిండి మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం 65 కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని తహసీల్దార్ తిరుపతయ్య అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త కష్టపడి తీన్మార్ మల్లన్న ను గెలిపిద్దాం



బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

ప్రతి కార్యకర్త తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ఓ సైనికుడలే కష్టపడాలి అని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి బచ్చన్నపేట మండలం, గోపాల్ నగర్ గ్రామంలో పట్టభద్రుల ఇంటింటికి ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రులు తీన్మార్ మల్లన్న కు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న ప్రజా సమస్యలపై పోరాడే ఏకైక వ్యక్తి అని అన్నారు .వారి గెలుపు కోసం ప్రతి కార్యకర్త నాయకులు ప్రతి ఓటర్ ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను తెలియజేస్తూ మల్లన్న గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఘనపురం నాగేష్, పోశయ్య ,చింతలకరుణాకర్, నాగభూషణం ,గంగరబోయిన ఐలయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

## ధాన్యంసేకరణప్రక్రియనువేగవంతం చేయాలనిఅధికారులనుఆదేశించిన.. జిల్లాప్రత్యేకఅధికారినిశృతి ఓజ.



ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల్ జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లా లోని ధాన్యం సేకరణ కొనుగోలుకేంద్రాలలోమిగిలి ఉన్న ధాన్యంసేకరణ ప్రక్రియనువెంటనేవేగవంతంచేయాలనిజిల్లాప్రత్యేకఅధికారి,ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ శృతి ఓజఅధికారులకుఆదేశించారు.బుధవారంగద్వాలమండలం బీరెల్లి, లత్తిపురం గ్రామాలలోకొనసాగుతున్న వరిధాన్యంకొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్,తోకలిసి ఆమె సందర్శించారు. ఈ సందర్బంగా ఐకెపి ద్వారా నిర్వహిస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థంఅందుబాటులోఉన్నసదుపాయాలను ఆమె పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని, సేకరించిన ధాన్యాన్ని వెనువెంటనే లారీలలో లోడ్ చేయించి రైస్ మిల్లులకుతరలించాలని శృతి ఓజ ఆదేశించారు. డాటా ఎంట్రీ పనులను ఎప్పటికప్పుడునిర్వహిస్తూ, రైతులకు వెంటనే డబ్బులుచెల్లించేవిధంగా చర్యలు చేపట్టాలనీ, శృతి ఓజ అధికారులకు సూచించారు. అకాల వర్షాలుకురుస్తున్నందున ధాన్యం తరలింపులో జాప్యానికితావులేకుండా చూడాలని శృతి ఓజ అన్నారు. కొనుగోలు కేంద్రాలలోసరిపడాటార్పాలిన్లు, గన్నీబ్యాగులు అందుబాటులోఉండేలా ముందస్తుచర్యలుతీసుకోవాల్లనిఆమెఅధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయసిబ్బంది,రైతులుతదితరులుపాల్గొన్నారు.

## వేసవి క్రీడా శిక్షణా శిబిరం



ప్రజా గొంతుక ఓదెల :

కనగర్తి వేసవి క్రీడా శిక్షణా శిబిరాన్ని సందర్శించిన డి వై ఎస్ ఓ సురేష్ శిక్షణ తీసుకుంటున్న క్రీడాకారుల ను పరిచయం చేసుకొని సలహాలు సూచనలు అందించారు క్రీడల్లో పాల్గొనడం వల్ల ఆరోగ్యం తో పాటు మానసిక ఉల్లాసం మరియు చురుకుదనం పెరుగుతాయి అని. క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ చూపితే జిల్లాస్థాయి రాష్ట్ర స్థాయి లో రాణించి జాతీయ స్థాయిలో మంచి పేరు ప్రతిష్టలతో పాటు ఉద్యోగాలు కూడా పొందవచ్చు అని పిల్లలని ప్రోత్సహించారు.సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ రమేష్ మరియు కొలనూర్ పి ఈ టి తాండ్ర ప్రణయ్ విద్యార్థులకు మెళకువలు అందించారు.

# తిరుమలశ్రీవారినిదర్శించుకున్న

# తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి.





**తెలుగు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలనీ ఆకాంక్షించిన రేవంత్ రెడ్డి**

**ప్రజా గొంతుక న్యూస్,**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతోఉండాలని తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు తెలంగాణముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. బుధవారం సీఎం రేవంత్ రెడ్డి కుటుంబసమేతంగా తిరుమలశ్రీవారినిదర్శించుకున్నారు. సంప్రదాయ దుస్తులు ధరించి భార్య, కూతురు, మనవడు, అల్లుడితో కలిసి శ్రీవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, పూజారులు ఆయనకు ఘన స్వాగతంపలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివైకుంఠ ద్వారం గుండాశ్రీవారిఆలయంలోకిప్రవేశించికుటుంబసభ్యులతో కలిసి స్వామి వారినిదర్శించుకున్నారుఅంతకంటే ముందు ఉదయం తన మనవడి పుట్టెంటుకలను స్వామి వారికిసమర్పించిమొక్కులుచెల్లించుకున్నా ముఖ్యమంత్రి రేవంత్.

**మంచి సంబంధాలు ఉండాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.**

శ్రీవారిదర్శనంఅనంతరం సీఎం రేవంత్ రెడ్డి మీడియాతోమాట్లాడుతూ,ఆంధ్రప్రదేశ్,రాష్ట్రంలోఏర్పడబోయేప్రభుత్వంతోమంచిసత్సంబంధాల ం కలగి ఉండాలని ఆకాంక్షించారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతోఉండాలని స్వామి వారిని ప్రార్థించానని రేవంత్ చెప్పారు.శ్రీవారిదర్శనానికివచ్చేభక్తులసౌకర్యార్థం తమ వంతు సేవలు అందించేందుకుతెలంగాణప్రభుత్వంసైతం,సహకరిస్తుందనిముఖ్యమంత్రిరేవంత్,రెడ్డిప్రకటించారు. కాగా, తెలంగాణలో కాంగ్రెస్,పాలనలోరైతులుసంతోషంగాఉన్నారని ఆయన అన్నారు. సకాలంలో వర్షాలు కురవడంతోనీటిసమస్యలుతీరాయనీముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు స్వామివారిఆశీస్సులతో తెలంగాణతోపాటు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా అభివృద్ధి చెందాలని కోరుకున్నానని సీఎం రేవంత్ చెప్పారు.

**హైదరాబాద్,తిరుగుపయనం.**

తిరుమల వెంకన్నను దర్శించుకున్నఅనంతరం ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు తిరుగుపయనంఅయ్యారు. తిరుమల నుంచి రేణిగుంటవిమానాశ్రయానికి బయలుదేరారు. రేణిగుంట నుంచి ప్రత్యేక విమానంలోముఖ్యమంత్రి ఆయన కుటుంబ సభ్యులుహైదరాబాద్‌కు బయలు దేరుతారని సీఎం ఇంటలిజెన్స్ వర్గాలు తెలిపారు

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి :: ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ధాన్యం కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్ లు రైతులకు అందుబాటులో ఉండాలి.**

**ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కే అనిల్ కుమార్.**

ములుగు మే 22 : జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రాలలో రైతులకు టార్పాలిన్ లు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.బుదవారం గోవిందరావు పేట మండలం చాల్వాయి గ్రామం లోని, పి ఎ సి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి తో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో సమస్యలు ఉన్నాయా, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ఏమైనా ఇబ్బందులు పెడుతున్నారా అనే అంశాలను స్వయంగా రైతులను అడిగి తెలుసు కున్నారు. ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఏ ఒక్క రైతు కూడా అధైర్యపడవద్దని తెలిపారు. అకాల వర్షాల కారణంగా ప్రతి కేంద్రం లో టర్పాలిన్ లు అందుబాటులో ఉండాలని ధాన్యం కొనుగోలు నిర్వాహకులకు సూచించారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఆ దిశగా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఇబ్బంది కలుగుతే అధికారుల దృష్టికి తీసుకురా వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై మేనేజర్ బి.రాంపతి, డి సి ఓ సర్దార్ సింగ్, గోవిందరావుపేట్ తహసిల్దార్ సృజన్ కుమార్, ఎంపీడీవో, ఎంపీఓ, తది తరులు పాల్గొన్నారు.



## పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియ ను

## పకడ్బందీగా నిర్వ హించాలి :: జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్

**ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కే అనిల్ కుమార్.**

ములుగు మే 22: ఈ నెల 27 న నిర్వహించే వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి. అన్నారు.

బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఉపఎన్నికలో విధులు నిర్వ హించు నోడల్ అధికారులు, సెక్టార్ అధికారులు, తహ సిల్దార్లు, ఎంపీడీఓలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27 న నిర్వహించే వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉపఎన్నిక పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.

పట్టభద్రుల ఉపఎన్నికలో 52 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. ములుగు నియోజకవర్గ వ్యాప్తంగా 10, 299 మంది పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించు కోనున్నారని, ఇందుకొరకు 17 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పట్టభద్రుల ఉప ఎన్నికలో 20 మంది పీఓలు, 20 మంది ఏపిఓలు, 40 మంది ఒపిఓ లకు విధులు కేటాయించా మన్నారు. అధికారులు ఎన్నికల నియమ నిబంధనలు మేరకు తు.చ తప్పక విధులు నిర్వహించాలని అన్నారు. పట్టభద్రుల ఉప ఎన్నికను ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని ఆయన తెలిపారు. బాలేట్ జారీ తదుపరి కౌంటర్ ఫైల్ పై ఓటరు సంతకం తీసుకోవా లన్నారు. పురుష, మహిళా ఓటర్ల సంఖ్యను నమోదు చేయాలని అన్నారు. బ్యాలెట్ పేపరును ఓటరుకు ఇచ్చేటప్పు డు క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. అలాగే ఓటర్లు ఓటు హక్కు విని యోగంలో పోలింగ్ సిబ్బంది ఇచ్చిన వాయిలెట్ కలర్ స్కెచ్ పెన్ తో పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎదురుగా క్రమసంఖ్యలు వేయాలని తెలిపారు. ఓటరు ఓటు వేసే వ్యక్తి పేరు ప్రక్కన 1 నుండి నంబర్లు వేయాలని, నంబర్లు వేయకపోతే ఓటు చెల్లుబాటు కాదని అన్నారు. పిఓ ఇచ్చిన వాయిలెట్ పెన్ కాకుండా ఇతర రంగుల పెన్నులు వాడితే బాలేట్ చెల్లుబాటు కాదని స్పష్టం చేశారు. ప్రతి బ్యాలెట్ పేపర్ పై పోలింగ్ ఆఫీసర్ సంతకం చేయాలని తెలిపారు.

ప్రతీ పోలింగ్ కేంద్రంలో పిఓతో పాటు ఎపిఓ, ఓపిఓ ఉంటారని తెలిపారు. 27వ తేదీ ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని అన్నారు.



టెండర్, చాలెంజ్ ఓట్లు వేస్తే పిఓ ప్రత్యేక ఎన్వలప్ లో భద్రపరచాలని అట్టి వివరాలు పిఓ డైరీ లో నమోదు చేయా లని అన్నారు. ఓటర్ కు ఎడమ చేతి మధ్య వేలుకు ఇండిబుల్ ఇంకు పెట్టాలని అన్నారు. పట్టభద్రుల ఉప ఎన్నికలో ఓటు హక్కు వినియో గించుకునే ఓటర్లు పోలింగ్ కేంద్రంలోకి సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు, మారణాయుధాలు, మంచి నీళ్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని నిశిత పరిశీలన చేయాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో పోలింగ్ మెటీరియల్ పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 26వ తేదీన మెటీరియల్ ఇవ్వడం జరుగుతుందని, అదే రోజు పోలింగ్ కేంద్రాలకు చేరుకుని మరుసటి రోజు పోలింగ్ ప్రక్రియకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. వయోవృద్ధులు, దివ్యాన్గుల సహాయార్థం పోలింగ్ కేంద్రాల్లో వీల్ చైర్లు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి , డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, డి ఎం హెచ్ ఓ అప్పయ్య, ఈ ఈ పి ఆర్ అజయ్ కుమార్, సివిల్ సప్లై డిఎం డి రాంపతి , బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్ రెడ్డి, డిసిఓ సర్దార్ సింగ్, డిపిఆర్ఓ ఎండి రఫీక్, బి డబ్ల్యు ఓ స్వర్ణలత, అగ్రికల్చర్ ఏడి కే శ్రీ పాల్, ఆర్టీవో సిరాజ్ రెహమాన్, ములుగు తహసిల్దార్ ఏం విజయభాస్కర్, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, సూపర్ ఇండెంట్ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ఏనుగుల రాకేష్ రెడీ నీ అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:**



ఈ నెల 27 న జరిగే నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్ట భద్రుల ఉప ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఏనుగు రాకేష్ రెడ్డి నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ప్రధాన కార్యదర్శి బొడ్డు పల్లి జయంత్ పట్ట భద్రులను కోరారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలు శ్యాసన మండలిలో ప్రశ్నించే గొంతుక విద్యావంతుడు బిట్స్ పిలని,మేనేజ్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ లో డబలు పీజీ చేసిన వ్యక్తి ఏనుగుల రాకేష్ రెడీ బ్యాలెట్ పేపర్లో సీరియల్ నంబర్ మూడు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్ట భాద్రులను కోరారు.

## ఈ కాలనీ పట్టించుకునేది ఎవరు చెరుకుపల్లి గ్రామంలో ఈ కాలనీ లేదా



**కాలనీకి వచ్చిన సీసీ రోడ్లు ఎటు పోయే కాలనీలో కరెంటు కష్టాలు**

**ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:**

నల్లగొండ జిల్లా డిండి మండలం చెరుకుపల్లి గ్రామం ప్రకాష్ నగర్ కాలనీ పట్టించుకునే నాథుడే లేడా గతంలో కాలనీకి వచ్చిన సిసి రోడ్లు ఏమైపోయాయి కాలనీలో కరెంటు కష్టాలతో బాధపడుతున్న పట్టించుకోని అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు 2022 23 లో కాలనీకి వచ్చిన సీసీ రోడ్లు ఏమయ్యాయి అని కాలనీ వాసులు వాపోతున్నారు. కాలనీలో స్తంభాలు పాతి నెలలు గడుస్తున్న కరెంటు వైరు గుంజకపోవడం కాలనీలో కరెంటు లేకపోవడం వలన ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. చెరుకుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో విన్నపించుకున్న ఫలితం లేకుండా పోయిందని కాలనీవాసులు వాపోతున్నారు కాలనీ సమస్యలు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి స్పందన లేకపోవడం కాలనీ ప్రజలు అయోమయ స్థితిలో ఉన్నారు ఇప్పుడైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకాష్ నగర్ కాలనీలో కరెంటు సమస్యలు నీటి సమస్యలు సీసీ రోడ్లు కాలనీలో ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలని గ్రామ పెద్దలకు ఎమ్మెల్యే కి మా బాధను విన్నవించుకుంటున్నాము అని కాలనీ ప్రజలు కోరుకుంటున్నారు.

## అక్రమ మైనింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు...



**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- అక్రమ మైనింగ్, ఇసుక రవాణాపై ప్రజలు సెల్ నెంబర్ 7995070699 కు సమాచారం అందించాలి**

**ప్రజా గొంతుక పెద్దపల్లి :**

జిల్లాలో అక్రమంగా ఇసుక, ఇతర గనుల మైనింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలో అక్రమ మైనింగ్ ను అరికట్టేందుకు గట్టి నిఘా పెట్టి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, ఇతర గనుల నుండి అక్రమంగా తరలించడం చట్ట ప్రకారం నేరమని, రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్, మైనింగ్, నీటిపారుదల, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అక్రమ మైనింగ్ నివారణకు కృషి చేయాలనీ అన్నారు.

మానేరు నది వద్ద ఇసుక మైనింగ్ కు జిల్లాలో ప్రస్తుతం ఎటువంటి అనుమతి లేదని, మానేరు నది పరివాహక ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుక తరలించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మానేరు నది పరివాహకం వద్ద ఇసుక మైనింగ్ పట్ల ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుందని అప్పటి వరకు అక్కడి నుంచి ఇసుక తీసుకువెళ్లడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు.

అక్రమ మైనింగ్, ఇసుక రవాణా చేసే వాహనాల యజమానులు, డ్రైవర్లు, ఇతర సిబ్బందిపై కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

జిల్లాలో అక్రమ మైనింగ్, ఇసుక రవాణా పట్ల ప్రజలు సెల్ నెంబర్ 7995070699 కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, వెంటనే అక్రమ మైనింగ్ ఇసుక తరలింపు నిలిపివేసేలా చర్యలు తీసుకుంటూ, అక్రమాలకు పాల్పడుతున్న వారిని చట్టప్రకారం శిక్షించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవం సందర్భంగా...



**- ఎమ్మెల్యే విజయరమణారావు**

ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలంలోని రూపునారాయణ పేట గ్రామంలో శ్రీ.శ్రీ.శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవం సందర్భంగా ఆలయాలల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు

అనంతరం ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యే విజయరమణ రావు ని శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి...

ప్రజా గొంతుక పెద్దపల్లి :

పెద్దపల్లి జిల్లాలో శుక్రవారం అనగా 24వ తేదీ నుండి జరగబోయే ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలో మొత్తం 16 సెంటర్లలో పరీక్షలు నిర్వహించనున్నట్లు, రామగుండం పరిధిలో 4, పెద్దపల్లి పరిధిలో 4, మంథని పరిధిలో 2, సుల్తానాబాద్ పరిధిలో 2, శ్రీరాంపూర్, ధర్మారం, జూలపల్లి, ముత్తారం పరిధిలో ఒక్కొక్క పరీక్షా కేంద్రం చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థులు సుమారు 3196, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 2314 మంది పరీక్షలకు హాజరవుతారన్నారు.

మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, రెండవ సంవత్సర విద్యార్థులకు సాయంత్రం 2-30 నుండి 5-30 వరకు పరీక్షలు ఉంటాయని, ప్రతి పరీక్షా కేంద్రానికి నియమించిన చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరా, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్ సౌకర్యం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

పరీక్షల నిర్వహణకు ఒక జిల్లా పరీక్షల కమిటీ, రెండు సెట్టింగ్స్ స్క్వాడ్స్, ఒక ఫ్లేయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసి, ప్రతి పరీక్ష కేంద్రంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసుకునే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## బాధితుడికి సెల్ ఫోన్ అప్పగించిన ఎస్ఐ శివప్రసాద్..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు.....




నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం ,చామలేడు గ్రామానికి చెందిన గుండెబోయిన నగేష్ ఇటీవల మోటార్ సైకిల్ పై గుర్రంపొడు నుండి నల్గొండ వెళుతుండగా తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు దీనిపై గుర్రంపొడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై శివప్రసాద్ ,సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా తన మొబైల్ ని ట్రాక్ చేసి బుధవారం బాధితుడికి సెల్ ఫోన్ అప్పజెప్పారు దీంతో గుర్రంపొడు పోలీసుల పని తీరు పై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు..

## గ్రామపంచాయతీల పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలి రాష్ట్ర సర్పంచుల సంఘం డిమాండ్




ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ మే 22

తెలంగాణ వ్యాప్తంగా ఎన్నో అభివృద్ధి పనులు చేసి నేటికీ బిల్లులు అందక నానా ఇబ్బందులు పడుతున్న సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని సర్పంచుల సంఘం డిమాండ్ చేసింది. గ్రామాలలో అభివృద్ధి అనే ఆకాంక్షతో వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు, డంపింగ్ యార్డులు, సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాలువలు, వీధి లైట్ల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణ, క్రీడా ప్రాంగణాలు మొదలగు అనేక కార్యక్రమాలు విడతల వారీగా చేపట్టి ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దడంలో సర్పంచుల పాత్ర కీలకమని తెలంగాణ సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్, తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహా రెడ్డి పేర్కొన్నారు ఎంతో కష్టపడి గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన సర్పంచుల బిల్లుల చెల్లింపులలో గత, ప్రస్తుత ప్రభుత్వాలు జాప్యం వహించి సర్పంచులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లుల విషయమై ప్రభుత్వానికి పలుమార్లు వినతి పత్రాలు అందించినా, కాగితానికే పరిమితమయ్యాయని వాపోయారు ఈమేరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ దగ్గర పడుతున్న నేపథ్యంలో గ్రామపంచాయితీల పెండింగ్ బిల్లులు విడుదల చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ ఎన్నికల సంఘం కమిషనర్ పార్థసారథికి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ప్రనిల్ చందర్, ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, సముద్రాల రమేష్, పంబ కరుణాకర్, రామకృష్ణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

### శాసనమండలి ఎన్నిక నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రంలో

## అన్ని ఏర్పాట్లు చేయాలి :: జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కే అనిల్ కుమార్.



ములుగు మే 22 : వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసన మండలి పట్టపద్రుల ఉప ఎన్నిక పోలింగ్ నిర్వహణలో భాగంగా కోసం ఎన్నికల సామాగ్రి పంపిణీ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని సంబంధిత అధికారులను ఆదేశించారు.

బుదవారం శాసనమండలి పోలింగ్ ప్రక్రియపై హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి షభరిష్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి ల తో కలసి పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26న ఎన్నికల మెటీరియల్ పంపిణీ, 27న రిసెప్షన్ సెంటర్ కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెటీరియల్ పంపిణీకి, స్వీకరణకు నోడల్ అధికారు లను నియమించామని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ 26, 27 తేదీల్లో సిబ్బందికి త్రాగునీరు, వైద్య శిభిరం, అల్పాహారం, భోజన ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు. ఎలాంటి లోటుపాట్లుకు తావు లేకుండా పక్కాగా, పకడ్బందీగా పోలింగ్ సామాగ్రి పంపిణీ చేయాలని, అలాగే 27న స్వీకరించాలని, చెక్ లిస్ట్ ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా పరిశీలన చేయాలని సంబందిత నోడల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. 26వ తేదీన మెటీరియల్ తీసుకున్న సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకుని పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్. ముగిసిన తదుపరి రిసెప్షన్ కేంద్రం నుండి పటిష్ఠ భద్రత, పోలీస్ ఎస్కార్ట్ తో నల్గొండ రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి క్లోజ్డ్ వాహనంలో తరలించనున్నట్లు తెలిపారు. ఎక్కడైనా ఇబ్బందులు వస్తే తన దృష్టికి తేవాలని అధికారులకు సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీ లించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆర్డీఓను ఆదే శించారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తు న్నట్లు తెలిపారు.ఈ సమావేశం లో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి , జిల్లా నోడల్ అధికారులు , ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైన్ షాప్ లో డబ్బులను ఎత్తుకెళ్లిన వైనం

**- ఓదెల వైన్ షాప్ లో దొంగతనం**

**1,70 వేలు నగదు చోరీ**

ప్రజా గొంతుక ఓదెల :




ఓదెల మండలలోని ఓదెల గ్రామంలో మల్లికార్జున వైన్ షాపులో మంగళవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు వైన్ షాప్ కు వెనకాల ఉన్న దర్వాజా ద్వారా ప్రవేశించి అందులో కౌంటర్లో ఉన్న లక్ష డెబ్బై వేలు అపహరించారు. అదే రోజు ఒక రైతు తనకు ధాన్యం అమ్మిన డబ్బులు తన అకౌంట్ నుండి వైన్ షాప్ ఓనర్ అకౌంట్లకు లక్ష రూపాయలు ట్రాన్స్ఫర్ చేశారు, షాపులో మంగళవారం రెండు లక్షల 70 వేలు ఉండడంతో రైతుకు ఇచ్చే లక్ష రూపాయలు తీసి ఒక కవర్లో ఉంచాడు, ఉదయాన్నే రైతుకు ఇచ్చేందుకు పక్కకు పెట్టడంతో ఆ లక్ష రూపాయలు ముట్టకపోవడం విశేషం. ఈ విషయం బుధవారం ఉదయాన్నే షాపు 10 గంటలకు ఓపెన్ చేసి చూడడంతో కౌంటర్లో వస్తువులు అన్ని చిందరవందరిగా ఉండడం చూసి చోరీ జరిగిందని అనుమానం వచ్చి చూడగా డబ్బులు లేకపోవడంతో వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో, ఎస్సై అశోక్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని చోరీ జరిగిన తీరును పరిశీలించారు .వైన్ షాప్ యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు . అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ, దాదాపు మంగళవారం రాత్రి రెండు గంటల సమయంలో షాపు కు వెనకాల ఉన్న దర్వాజను గట్టిగా తోయడంతో దానికున్న బేడం ఉడిపోవడంతో అందులో నుండి ప్రవేశించాడని, ఆ తలుపుకు అడ్డంగా చిన్న ఆల్ ఆల్ మర ఉంది దాన్ని పక్కకు తోసేసి లోపలికి ప్రవేశించి కౌంటర్ దగ్గరికి వచ్చి డబ్బులు దొంగిలించడం జరిగిందని త్వరలోనే దొంగలను పట్టుకుంటామని ఎస్సై అశోక్ రెడ్డి తెలిపారు.

# నిరుద్యోగులను మోసం చేసిన గత ప్రభుత్వాలు



**-పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలి**

**- మాజీ మంత్రి, బీజేపీ నేత ఈటల రాజేందర్**

**- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని వినతి**

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ :

నిరుద్యోగులను గత ప్రభుత్వాలు మోసం చేసాయని, మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అరచేతిలో బెల్లం పెట్టి మోచేతిని నాకిస్తోందని మాజీ మంత్రి,బీజేపీ నేత ఈటల రాజేందర్ అన్నారు.బుధవారం బీజేపీ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్ రెడ్డి తో కలిసి ఈటల విలేకరుల సమావేశంలో మాట్లడుతూ గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు ఏవీ అమలు కాలేదని,కేసీఆర్ నిరుద్యోగులకు ఇస్తానన్న భృతి ఇవ్వలేదన్నారు.కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ వేస్తామని ఇప్పటి వరకు దాని ఊసే లేదని,నిరుద్యోగ భృతి ఇవ్వడం లేదని నిరుద్యోగులను కాంగ్రెస్ పార్టీ కూడా మోసం చేస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం నాలుగు డీఏలు చెల్లిస్తే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క డీఏ కూడా ఇవ్వలేదన్నారు.ఆర్టీసీ ఉద్యో లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని,అంగన్వాడీ టీచర్లకు రూ.18 వేల జీతం ఇస్తామని చెప్పిన హామీల ను మర్చి పోయారన్నారు.కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులపై పోరాటం చేస్తామన్న కాంగ్రెస్ నేడు అదే తప్పులు,అదే మోసం చేస్తున్నదన్నారు.విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయి చెల్లించడం లేదని,దీంతో జీతాలు ఇవ్వలేక స్కూళ్లు,కాలేజీల యాజమాన్యాలు చాలా ఇబ్బందులు పడుతున్నాయన్నారు.నిరుద్యోగులు,ఉద్యోగులకు బీజేపీ అండగా ఉంటుందని, త్వరలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు ఆలోచించి,బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ప్రజా గొంతుక
గురువారం 23 మే 2024

## పట్టభద్రులారా .....

# బీజేపీ అభ్యర్థి కి ఒక్క అవకాశం ఇవ్వండి





- నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్,బారాస లకు బుద్ధి చెప్పాలి
- రాజ్యసభ సభ్యుడు డా.కె.లక్ష్మణ్

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

పట్టభద్రులారా బీజేపీ అభ్యర్థి కి ఒక్క అవకాశం ఇవ్వండి అని రాజ్యసభ సభ్యుడు డా.కె.లక్ష్మణ్ అన్నారు.బుధవారం పట్టణంలోని ఓ వేడుకల మందిరంలో బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం లో వారు మాట్లాడుతూ నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ బారాస లకు బుద్ధి చెప్పాలన్నారు.ఉప ఎన్నిక వచ్చిందే బారాస వల్ల అని,పట్టబద్రులను గాలికి వదిలేసిన వారికి ఓటు అడిగే హక్కు లేదన్నారు.ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ 5 వ స్థానంలో ఉందని దానికి ప్రధాన మంత్రి మోడీ కృషి ఎనలేనిదని ‘సబ్కా సాత్ సబ్కా వికాస్ నినాదంతో దేశ ప్రజలను ఏకం చేసే విధంగా మోదీ పాలన సాగిస్తున్నారని,ప్రపంచ దేశాలు నేడు భారత్ వైపు చూస్తున్నాయని,దానికి కారణం మోడీయేనని అన్నారు.ముస్లిం

లను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసిన పార్టీల వెన్నులో వణుకు పుటిస్తున్నారని,ట్రిపుల్ తలాక్ చట్టం ద్వారా ముస్లిం మహి

ళలకు భద్రత పెరిగిందని అన్నారు.నిరు

ద్యోగులను మోసం చేసిన బీఆర్ఎస్ కి తగిన బుద్ధి చెప్పడానికి పట్టభద్రులు సిద్దంగా ఉన్నారని తెలిపారు.నిరుద్యోగ భృతి ఇస్తా

మని హామీ ఇచ్చిన కాంగ్రెస్.. నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టిందని,జాబ్ క్యాలెండర్ ఊసే లేదని నిరుద్యోగులు ఇంకా మోసపోవడానికి సిద్దంగా లేరన్నారు.గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.గౌరవ అతిథిగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ అవసరాల కోసం పార్టీ మారుతున్న వారిని నిరుద్యోగులు గమనించాలని,నమ్మిన సిద్ధాంతం కోసం పార్టీ మారకుండా ఒకే పార్టీని నమ్ముకొని నిజాయితీగా ఉన్న వ్యక్తి ప్రేమేందర్ రెడ్డి అని,నిరుద్యోగులు,పట్టభద్రులు ఆలోచించి మొదటి ప్రాధాన్యత ఓటును బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్ కి వేసి గెలిపించాలని కోరారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశం మొత్తం మోడీ వైపు చూస్తోందని,నిరుద్యోగులు మోసపోకుండా ఆలోచించి సీరియల్ నెంబర్ 1 లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తన అభ్యర్థిత్వాన్ని బలపరచాలన్నారు.

